అమృతాంజనివారి
తామరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

300996

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 72 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 13-6-1957 Reg. No. M. 1118

1956 జులైనుంచీ హెచ్చు నీటి తీరువ వ

రాష్ట్రాలు మార్కెటులో ఋణాలు తీసుకోవరాదని రిజర్వ్‌బాంకు సూచన

పొదుపుఉద్యమంవల్ల లభించేఆదాయంలో రాష్ట్రాలకు మూడింట రెండు వంతులు

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

న్యూఢిల్లీ, జూన్ 10: ఈ ఆర్థికసంవత్సరంలో ప్రజల వద్దనుంచి ఋణాలు తీసుకొనే విషయమై భారతప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాష్ట్రాల ఆర్థిక శాఖామంత్రులతో ఇష్టాగోష్ఠి చర్చలు జరుపనున్నారు. ఈ సమావేశం జూన్ 23 వ తేదీని బొంబాయిలో జరుగుతుందని తెలుస్తూన్నది.

క్రిందటి ఏడాది అనుభవం దృష్ట్యా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెటులో ఋణాలు తీసుకొనరాదని రిజర్వ్‌బాంకు సలహా ఇచ్చినది.

1956-57 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలవద్దనుంచి మొత్తం దాదాపు 62 కోట్ల రూపాయలు ఋణంగా తీసుకొన్నవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధంగా మొత్తం 265 కోట్ల రూపాయలు ఋణంగా సేకరించడానికి ఏర్పాటు అయినది. ఆ దృష్ట్యా ఒక్క ఏడాది రాష్ట్రప్రభుత్వాలు అంత మొత్తం సేకరించగలగడం సంతృప్తికరంగానే ఉన్నట్లు గోచరించకమానదు.

కాని, క్రిందటి ఏడాది రాష్ట్ర ప్రభుత్వాలు ఋణాలు తీసుకొనడానికి చేసిన ప్రయత్నంవల్ల మార్కెటుమీద ఒత్తిడి అధికమైనది. దానివల్ల చాల రాష్ట్రప్రభుత్వాల ఋణపత్రాలు చాల ఎక్కువ డిస్కౌంటుతో విక్రయించడం జరిగినది. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు తమ సెక్యూరిటీలను తాకట్టిరికి కొనవలసి వచ్చినది.

అయితే మామూలుగా కేంద్ర ప్రభుత్వానికి ఋణాలు ఇచ్చే సంస్థల వద్దనుంచి ఋణాలుతీసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించని పక్షంలో ఆ ప్రభుత్వాలు మార్కెటులో ఋణాలు తీసుకొనడానికి కేంద్రం అడ్డుచెప్పదని తెలుస్తున్నది.

బొంబాయి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే వడ్డీ రేటు గురించి కూడా చర్చలు జరుగుతాయి.

రాష్ట్రాలు ఈ ఆర్థిక సంవత్సరంలో మార్కెటులో 58,80,00,000 రూపాయిలకు మించకుండా ఋణం సేకరించడానికి ఏర్పాటు జరుగవచ్చు. ద్వితీయ పంచవర్ష వర్షప్రణాళిక క్రింద రాష్ట్రాలు రెండవ సంవత్సరం కార్యక్రమాలు అమలు పరచడానికి ఋణాలద్వారా అంత మొత్తం సేకరించగలవని అంచనా వేయడమైనది.

మార్కెటులో ఋణాలద్వారా సేకరించే మొత్తం తక్కువ అయినట్లయితే పొదుపు ఉద్యమంవల్ల లభించే ఆదాయంలో ఎక్కువ వాటా రాష్ట్రాలకు ఇచ్చివేస్తే బాగుంటుందని ప్రతిపాదన ఒకటి ఉన్నదనీ, పొదుపు అభివృద్ధి మండలి ఇటీవల ఢిల్లీలో జరిపిన సమావేశంలో, పొదుపు ఉద్యమంవల్ల లభించే ఆదాయంలో మూడింట రెండువంతులు రాష్ట్రాలకు ఇవ్వాలనే ప్రతిపాదనను ముఖ్యమంత్రులు చర్చించారు.

ఈ ప్రతిపాదన ననుసరించి ఈ ఉద్యమం క్రింద ఏర్పాట్రంలో వసూలు అయ్యే మొత్తంలో ఆ రాష్ట్రం మూడింట రెండువంతులు తీసుకొంటుంది. అయితే ఒక్క పరగణ ఉంటుంది. ఒక జిల్లాలో కాని మండలంలో కాని వసూలు అయ్యే మొత్తంలో పగానికి తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ జిల్లాలో కాని, మండలంలో కాని ఖర్చుచేయవలసి ఉంటుంది. పొదుపు ఉద్యమంవల్ల లభించే ఆదాయంలో కేంద్రం వాటా తగ్గినా, స్థానికాభివృద్ధి ప్రణాళికలు అమలు పరచడం మూలంగా పొదుపు ఉద్యమంవల్ల లభించే ఆదాయం క్రమేణా పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. హెచ్చుపడ్డీ లభించడమే కాకుండా, తన ప్రాంతం అభివృద్ధి చెందడానికి హామీ ఉండడంవల్ల పొదుపు ఉద్యమంలో పెట్టుబడి పెట్టడానికి ప్రజలు, ముఖ్యంగా చిన్న మొత్తాలు పొదుపు చేసేవారు, ముందుకు రాగలరని కూడా కేంద్రం అభిప్రాయం.

ఆంధ్ర శాసనసభ ఆమోదించిన చట్టంక్రింద నిబంధనల ప్రకటన

బావులు చెర్వుల క్రింది మాగాణి భూముల మినహాయింపు

హైదరాబాదు, జూన్ 11: ఆంధ్రప్రాంతంలో, నీటి తీర్వను రూపాయికి నాలుగణాలు పెంచుతూ లోగడ శాసనసభ ఆమోదించిన చట్టం 1956 జులైనుంచీ అమలుకు వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ శాసనంక్రింద నిబంధనలను ప్రభుత్వం ఇప్పుడు ప్రకటించింది. తెలంగాణ ప్రాంతంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి పూర్వం ఉన్న తీర్వే ఉంటుంది. హెచ్చింపు ఏమీ ఉండదు.

ఈ కొత్త నీటితీర్వ రేటు రేట్ జూలై 1-వ ప్రారంభమైన ఫసలీనుంచే అమలులోకి వస్తుంది. ప్రభుత్వ జలధారాల క్రింద సాగయ్యే భూములపై నా, ప్రభుత్వం స్వాధీనంచేస్తున్న జమీ ప్రాంతాలలోని జలధారాల క్రింద సాగయ్యే భూములపై నా కొత్త నీటి తీర్వ వసూలు చేస్తారు.

తీర్వ రేట్లు

ఈ దిగువ గరిష్ఠ పరిమితికి మించకుండా తీర్వ హెచ్చిస్తారు.

దుఫసల్ పంటలు కాకుండా తరిమ్మా పంటలకు నీరు పెట్టి పండించిన మొదటి పంటకు ఎకరానికి రు 10/- రెండవ పంటకు, మూడవపంటకు రు 5/-

ఆంధ్రవారి కోసం ఎకరానికి రు 15/-

బావుల క్రింద, ఊటకాలువల క్రింద చెరువుల క్రింద (వరి నీటివరద లేనిచో) సాగయ్యే భూములకు నీటి తీర్వ హెచ్చింపు వుండదు.

మద్రాసు సాగువరుల తీర్వ చట్టం ప్రకారం, తీర్వ హెచ్చింపుకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది.

యుగోస్లావియాతోహంగరీ బల్గేరియాల సంబంధాలు

వియన్నా, జూన్ 11: యుగోస్లావియాతో ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయసంబంధాలను పెంపొందించుకోవాలన్న ఇష్టాన్ని వ్యక్తం చేస్తూ, హంగరీ, బల్గేరియా ప్రభుత్వాలు నేడు ఒక ప్రకటన చేశాయి.

1960నాటికి రష్యాలో ఏడుగంటలే పని

సోవియట్ ప్రతినిధి వివరణ

జెనీవా, జూన్ 11: 1960 నాటికి రష్యాలోని కార్మికులందరికీ రోజుకు ఏడుగంటలుమాత్రమే పనిచేసే పథకాన్ని రష్యా ప్రభుత్వం అమలు పరుస్తుందని అంతర్జాతీయ కార్మికసంఘపక్షాలు మాట్లాడుతూ సోవియట్ ప్రతినిధి అలెగ్జాండర్ సోలోకోవ్ తెలిపారు. ఈ ఏడాది తొండోఅర్థభాగంనుంచే ఉక్కు కర్మాగారాలలో పనిచేసేవారు రోజుకు ఏడుగంటలు, గనులలో పనిచేసేవారు ఆరుగంటలుమించి పనిచేయవలసిన అవసరం ఉండదనికూడా ఆయన అన్నారు.

ఆయుధవిసర్జనపై ఒప్పందం కుదిరేందుకు అంతర్జాతీయ కార్మికసంస్థ తన చర్యలుతీసికోవాలనీ ఇందువల్ల కార్మిక సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయనీ ఆయన అన్నారు.

విజయవాడలో 2 వేల మంది

రాష్ట్రం అంతటా అ వ్యాపించిందని గవర్నరు

హైదరాబాదు, జూన్ 12: ఆంధ్రప్రదేశ్ శీతజ్వరం వ్యాపించిందని రాష్ట్ర గవర్నరు ప్రకటించారు. విజయవాడలో రోజుకు రెండువేలమంది క్రొత్తవారికి అంటుజాడ్యం సోకుతోంది. భద్రాచలం, ప్రొద్దుటూరు, రాజంపేటలలోకూడా ఈ వ్యాధి వ్యాపించింది.

మద్రాసు నగరంలో ఈ వ్యాధివల్ల మరో నలుగురు మరణించారు. వీరితో కలిపి మద్రాసురాష్ట్రంలో శీతజ్వరం వల్ల మొత్తం 17 మంది చనిపోయారు. నగరంలోని పాఠశాలలను జూలై 1 వ తేదీవరకూ తెరువరాదని మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

విజయవాడలో ఈ జ్వరం వారం రోజులక్రిందట ప్రారంభమైంది. ఇప్పటివ్యాధి ఎంతో ఉధృతంగా ఉంది. కృష్ణాపుష్కరాలకు వచ్చే వారికి ఈ జ్వరం తప్పక సోకుతుందనీ అందువల్ల ఇతరగ్రామాలలో కూడా ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉందనీ భారతీ వైద్యమండలి విజయవాడ శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాగంటి సూర్యనారాయణరావు, విజయవాడ వైద్యమండలి అధ్యక్షుడు డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఎంతో మందికి చెప్పినా, రోజుకు సుమారు రెండువేల మంది క్రొత్తవారికి ఈ జ్వరం సోకుతోందని కూడా వీరు తెలిపారు.

భద్రాచలంలో ఐదుగురికి జ్వరం

భద్రాచలంలో శీతజ్వరం విదురుకోకోంది. వీరు స్థానిక వైద్యులవద్ద చికిత్స పొందారు. భద్రాచలంలో కూడా శీతజ్వరం ప్రవేశించిందని డాక్టర్, పి. భాస్కరరావు చెప్పారు.

రాజంపేటలో 50 మందికి

రాజంపేటలో ఈ జ్వరం ఏభై మందికి సోకింది. ప్రభుత్వ ఆసుపత్రిలో వీరు మందులు తీసికొంటున్నారు.

ప్రొద్దుటూరులో ఇంటికి ఇద్దరు రోగులు

ప్రొద్దుటూరులో శీతజ్వర వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకు హెచ్చుతోంది. ప్రతి ఇంటికీ ఇద్దరైనా ఈ జ్వరంతో బాధపడుతున్నారు.

మద్రాసు రాష్ట్రంలో 17 మంది మరణం

నిన్న మద్రాసు నగరంలో శీతజ్వరం వల్ల మరో నలుగురు చనిపోయారు. వీరితో ఈరాష్ట్రంలో మరణించినవారి సంఖ్య 17 అయింది.

ఈజ్వరం నగరంలో చాల తగ్గుముఖం పట్టినా వివిధ జిల్లాలలో మాత్రం పెరుగుతోంది. ఉత్తర ఆర్కాట్ జిల్లా అంతటా తీవ్రవ్యాధి సోకిందని జిల్లా కలెక్టరు ప్రకటించారు.

జూలై 1 వరకు పాఠశాలలు తెరవరాదని ఉత్తర్వు

శీతజ్వర వ్యాప్తి నిరోధక చర్యగా

(2 వ పుట చూడుడు)

ఒరిస్సాప్రదేశ్ కాంగ్రెస్ రద్దు

కార్యవర్గానికి సలహా ఇచ్చే సంఘం ఏర్పాటు

కటక్, జూన్ 11: ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెసును రద్దుచేశారు. ప్రదేశ్ కాంగ్రెసుకు తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేయడంలో కార్యవర్గానికి తగిన సలహాయిచ్చి సహాయ పడేందుకు ఒక అన్ సంధాన సంఘాన్ని అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ఏర్పాటు చేశారు.

ఈ అనుసంధాన సంఘంలో శ్రీ యుతులు మొహారీ దేశాయ్, మహేంద్ర బెహరా చౌదరి, కృష్ణచంద్ర మహతాబ్, నిత్యానంద కనుంగో సభ్యులుగా ఉంటారు.

అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధిగా వచ్చిన శ్రీ సుశీల్ ముఖర్జీకూడా ఈ సంఘంతో కలిసి పని చేస్తారు.

జిల్లాకమిటీలూ కాంగ్రెసు సంస్థను ఏ విధంగా బలపర్చడమూ, అన్న సమస్యపై కొంతకాలంగా కాంగ్రెస్ వారిలోనూ వృష్టి కేంద్రీకరించారు. ఈ మధ్య జరిగిన ఎన్నికల అనుభవాన్ని [illegible] సమస్య మరింత ప్రధాన [illegible]

[illegible] ప్రదేశ్ కాంగ్రెసును పునర్నిర్మించడానికి యీ మధ్య ప్రయత్నాలు జరిగాయి కాని ఆశించిన ఫలితం [illegible] తీరకపోయింది. లేదా బాగుపడుతుందని కన్పడనందున, కాంగ్రెసు [illegible] రద్దుచేశారు.

[illegible] రాష్ట్రంలో కాంగ్రెసు కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించి, సంస్థకు గట్టి పునాది నిర్మించేందుకు, తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరమని భావించారు.

ఈ అనుసంధాన సంఘం త్వరలో సమావేశమై తాత్కాలిక సంఘంలో సభ్యులుగా ఉండవలసిన వారిని నిర్ణయిస్తుంది.

ఇవాళటి కార్యవర్గ సమావేశానికి, జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు హాజరైనారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘం రద్దుకు తీవ్రంగా ఆక్షేపించారు.

పశ్చిమాసియాలో సైనికబల ప్రయోగ నిషేధానికి పశ్చిమరాజ్యాల అసమ్మతి

లండన్, జూన్ 11: పశ్చిమ ఆసియాలో సైనిక బలప్రయోగాన్ని నిషేధించాలంటూ రష్యా సూచనను పాశ్చాత్య అగ్రరాజ్యాలు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు, తిరస్కరించినట్లు తెలుస్తోంది.

మంతనాలకు అవకాశం

అయితే, వీరు, ఈ పశ్చిమఆసియా వ్యవహారాలను గూర్చి రష్యాతో మంతనాలకు కొంచెం అవకాశాన్ని మాత్రం అట్టే వుంచినట్లు గూడా తెలుస్తున్నది.

అర్థం ఒక్కటే: మాటలు వేరు

ఏప్రిల్ 19 న రష్యా, పశ్చిమ ఆసియాలో సైనికబల నివ్వసన విధానాన్ని సూచిస్తూ, పాశ్చాత్యరాజ్యాలను, ఈ తన సూచనను ఆమోదించవలసిందిగా కోరుతూ, ఈ మూడు రాజ్యాలకు ఉత్తరాలు వ్రాసింది. వాటికి, ఈమూడు రాజ్యాలు నేడు సమాధానాలు వ్రాశాయి. వీటిలో ఈ రాజ్యాలు మూడున్నూ చెప్పిన విషయం ఒకటే గాని, మాటలు మాత్రం వేరుగా వున్నట్లు తెలిసినవారు చెబుతున్నారు. ఈ బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు, రష్యా సూచనకు సమ్మతిని చూపలేదని కూడా వీరు అంటున్నారు. ఈ మూడు రాజ్యాల ప్రభుత్వాలు సంప్రదించుకునే ఈ ప్రత్యుత్తరాలు వ్రాశాయి.

మాక్మిలన్ తర్వాత వ్రాస్తారు

రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌కు ఒక ఉత్తరం వ్రాసివున్నారు. దానికి శ్రీ మాక్మిలన్ అనంతరం ప్రత్యుత్తరం వ్రాస్తారని, రష్యా వాయకులు ఫిన్లండు పర్యటనం ముగించుకు వచ్చినతర్వాత ఆ ఉత్తరం వెడుతుందని తెలుస్తున్నది.

రష్యాకు పశ్చిమ జర్మనీ గూడా వ్రాసింది

రష్యాకు పశ్చిమజర్మనీ గూడా ఒక ఉత్తరాన్ని వ్రాసింది. దీన్ని మొన్న శనివారంనాడే రష్యాకు అందజేశారు. ఇందులో రష్యా పశ్చిమ జర్మనీల మధ్య సమాలోచనలు ఏ పద్ధతిని జరగాలో వుంది. రష్యా వున్న జర్మనీవారి, పశ్చిమ జర్మనీలో వున్న రష్యావారిని మార్చిడి పెట్టుకోవడం ప్రధానంగా ఈ రెండు రాజ్యాలమధ్య సమాలోచనలు సాగాలని ఇందులో వుంది.

భద్రాచలంలో 118 డిగ్రీలు

భద్రాచలం, జూన్ 12: ఈ పట్టణంలో నిన్న 118 డిగ్రీల వేడి ఉన్నది. ఉదయం మొదలుకొని చాల రాత్రివరకు వడగాలి వీస్తూనే ఉన్నది.

ఉత్తరకొరియాలో అణ్వాయుధాలు!

దక్షిణ కొరియా రాయబారి ఆరోపణ

లండన్, జూన్ 11: ఉత్తర కొరియాలో కమ్యూనిస్టులు ఆటంబాంబులను, స్వయం చోదక అస్త్రాలను చేరుస్తున్నారని, దక్షిణకొరియాకు గూడా అటువంటి ఆయుధాలను ఇచ్చి, దాన్ని సంపన్నం చెయ్యడం మంచిదని అమెరికాలోని దక్షిణ కొరియా రాయబారి డా॥ తోఛాన్ యాంగ్ నేడు ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఇందువల్ల కొరియాలో ఆయుధ సమాపార్జన జిగీష అధికమయ్యేమాట నిజమే అయినా, కమ్యూనిస్టులకు, తాము బలపడుతున్నామని, విరోధులు బలహీనంగా వున్నారని అన్నభావాన్ని కల్గనియరాదని, ఈయన యీసందర్భంలో వాదించారు.

దక్షిణకొరియా అధ్యక్షుడు శ్రీ సింగ్మన్‌రీ పనుపున ఈయన విరోపా రాజ్యాలలో పర్యటనప్రారంభించాడు. 15 రాజ్యాలలో తిరిగి ఇప్పుడు ఇక్కడికి చేరుకున్నాడు. ఇక్కడినుంచి శుక్రవారంనాటికి వాషింగ్టన్ చేరుకుంటాడు.

ఈయనతో యీ పర్యటనలో పాలొన్న ఒక దక్షిణ కొరియా ప్రభుత్వోద్యోగి ఇలా చెబుతున్నాడు: "ఇవ్వాళ డా॥ యాంగ్, బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్‌లాయడ్‌ను కలుసుకున్నారు. దక్షిణ కొరియామీద గనుక కమ్యూనిస్టులు దండయాత్రచేస్తే బ్రిటన్, దక్షిణ కొరియాకు సహాయం చేస్తుందని శ్రీ లాయడ్ ఈ సందర్భంలో మాకు హామీ ఇచ్చారు."

అమెరికా అధ్యక్షుని ఆరోగ్యం

వాషింగ్టన్, జూన్ 11: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ రాత్రి హాయిగా నిద్రపోయాడు. ఆయన ఆరోగ్యం ఇప్పుడు బాగా కుదుటపడినట్లు వైద్యులు ప్రకటించారు.

పత్రికా రచయితల వేతనాలు

ఉభయపక్షాలతో మంత్రిచర్చలు

న్యూఢిల్లీ, జూన్ 11: కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ నుల్లాలీలాలనందా యీ మధ్యాహ్నం పత్రికాధిపతులను, పత్రికా రచయితలను విడివిడిగా కలుసుకుని, వేతనాల సంఘ నిర్ణయాలను గురించి చర్చించారు.

ఈవిషయాన్ని యింకా కొంత చర్చించడానికి, 18 తేదీన ఉభయ పక్షాలవారిని శ్రీ నందా సమావేశపరుస్తున్నారు.

విమానాలమంచి సైనిక స్థావరాల పరిశీలన

అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డల్లెస్ సూచన

వాషింగ్టన్, జూన్ 11: గగన వీధుల్నుంచి ఆర్కిటిక్ ప్రాంత పరిశీలన విషయంలో సోవియట్ రష్యాకు అమెరికా ఒక ఖచ్చితమైన ప్రతిపాదన చేయగలదని విదేశాంగ శాఖా కార్యదర్శి జాన్‌ఫాస్టర్ డల్లెస్ ప్రకటించారు. యూరప్‌కు సంబంధించిన పరిశీలన పథకం గురించి అమెరికా ఇతర మిత్రరాజ్యాల అభిప్రాయాలను తెలుసుకుంటూ వున్నదని వీరు వెల్లడించారు. మిత్రరాజ్యాల సమ్మతిని ముందుగా పొందకుండా అమెరికా అలాంటి పథకాన్ని ప్రతిపాదింపదని ఆయన స్పష్టంచేశారు.

లండన్‌లో జరుగుతూవున్న నిరాయుధీకరణ ఉపసంఘ సమావేశాల్లో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి హెరాల్డ్ స్టాసెన్, హఠాత్తుగా అమెరికా కావడం గురించి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ డల్లెస్ పై సమాధానం ఇచ్చారు. శ్రీ స్టాసెన్ క్రిందటి ఆదివారం వచ్చారు. ఇవాళ వారు శ్రీ డల్లెస్‌తో నిరాయుధీకరణ వ్యవహారాలు చర్చిస్తారు. పదిరోజుల క్రితం శ్రీ స్టాసెన్ అమెరికా అధ్యక్షునితోనూ, ఇతర ఉన్నతాధికారులతోనూ జరిపిన సంప్రతింపుల్లో ఒక కొత్త పథకం రూపొందింది. ఈ పథకాన్ని శ్రీ స్టాసెన్ బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా ప్రతినిధులతోనూ, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు చెందిన రాజ్యాలలోనూ చర్చిస్తున్నారు.

యూరప్‌లో విమానాలనుంచి పరిశీలింపతగు మండలాన్ని నిర్ణయించే విషయాన్ని చర్చించి రష్యా ప్రతిపాదనలకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయడానికి ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థకు చెందిన ప్రతినిధుల సంఘాన్ని ఏర్పాటు చేయడం మంచిదని శ్రీ స్టాసెన్ సూచిస్తున్నారు. రష్యా ఆర్కిటిక్ ప్రాంతంలో నేగాక, యూరప్‌లోనూ పరిశీలనకు మండలాలను వెంటనే నిర్ణయించాలని పట్టుబట్టవచ్చునని శ్రీ స్టాసెన్ అభిప్రాయపడుతున్నారు. అమెరికా తయారుచేసిన పథకంలో యూరప్ విషయం లేదు. కాని రష్యా యూరప్‌కూడా పరిశీలనకు లోనుకావాలని వాదిస్తున్నది. యూరప్‌లో ఏ మండలం విమానాల నుంచి పరిశీలనకు తగినది అని యూరపు రాజ్యాలు నిర్ణయించవలసి వుంటుంది గనుక అమెరికా ఆర్కిటిక్ ప్రాంతం విషయంలోనే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది. శ్రీ స్టాసెన్ వాషింగ్టన్ సంప్రతింపులు ముగించుకొని గురువారం లండన్‌కు తిరిగి వస్తారు.

పాకిస్తానీకి 10 ఏళ్ల కారావాసం

భారతదేశం గూఢచారి అని ఆరోపణ

కరాచీ, జూన్ 11: భారతదేశానికి గూఢచారిగా పని చేశాడన్న నేరం క్రింద కరాచీ ప్రత్యేక న్యాయమూర్తి, నేడు, శ్రీ ఏసాన్ హుస్సేన్ హోమ్మీకి 10 సంవత్సరాలు కఠిన కారావాసం శిక్ష విధించారు.

శ్రీ హోమ్మీని 1954 సెప్టెంబరు 24 న కరాచీలో అధికార రహస్యాల చట్టం ప్రకారం అరెస్టుచేశారు. ఇతనిఇంట్లో తమకు కొన్నిపత్రాలు దొరికాయని గూడా పోలీసులు అప్పుడు అన్నారు. ఇతని వయస్సు 84 సంవత్సరాలు.

1954 లో అరెస్టుచేసిన జగ్గరనుంచి ఖయిదులో వుంచినందువల్ల, యీ శిక్షలో దాన్నిగూడా కలిపే తాను దీన్ని విధించినట్లు యీ కరాచీ ప్రత్యేక న్యాయమూర్తి అన్నారు. అంతేఇతను ఇంకో 6 సంవత్సరాలు శిక్షను అనుభవించవలసి వుంటుంది.

పాక్ ప్రధాని ఫ్రాన్స్ పర్యటన

కరాచీ, జూన్ 11: పాకిస్తాన్ ప్రధాని శ్రీ హెచ్. యస్. సురావర్దీ జులైలో ఫ్రాన్సు, స్పెయిన్, ఇటలీ దేశాలకు వెడతారని యివాళ అధికార వర్గాల ద్వారా తెలిసింది. కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం అనంతరం జూన్ ఆఖరున లెబనాన్ వెళ్ళి, ఆ తర్వాత యీ మూడు దేశాలను ఆయన సందర్శిస్తారట.

ఓవర్సీస్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అయినా కాకున్నా, మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వముల సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ పరీక్షలకు పట్టుటకు; ఓరల్ లేక పోస్టల్ విద్యార్థులుగా చేరి చదువ వచ్చును. పోస్టల్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ ట్రేయినింగు గలదు. హాస్టలున్నది. ఎం. పి. ద్వారా రు. 1/- Principal, Madras College of Engineering, 97, Swaminaicken Street, Chintadripet, Madras-2. వారికి పంపి, ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారము పొందవచ్చును. మీ పేరు, అడ్రసుస్పష్టముగా కూపనులో వ్రాయవలెను.

పి. జి. బిందు మాధవరావు, బి. ఎస్. సి; బి. జి; ఏ. ఎం. ఐ. జి; (ఇండియా) ప్రిన్సిపాల్

కాలేజి 24-6-1957 ప్రారంభము.



చీరాల, ఐ. యల్. టి. డి. కంపెనీ కంట్రాక్టరు శ్రీ వడ్డి పుల్లయ్య నాయుడిగారి నిర్యాణము

చీరాల, జూన్ 8:—

చీరాల పురప్రముఖులును, చీరాల ఐ. యల్. టి. డి. కంపెనీ కంట్రాక్టరును చీరాల పురపాలకసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ వడ్డి జాగేశ్వరరావుగారి తండ్రియు, లేపల్లె శాసనసభ్యుడు శ్రీ యడుమ చెన్నయ్యగారి మామగారగు శ్రీ వడ్డి పుల్లయ్యనాయుడుగారు తమ 68 వ ఏట నిన్న మధ్యాహ్నం 3 గంటలకు చీరాలలో మరణించిరని తెలుపుటకు చింతిల్లుచున్నాము. వీరు కొంతకాలమునుండి ఆనారోగ్యముగా ఉండి మరణించిరి. నాయుడుగారి కళేబరమును నిన్న సాయంకాలము చీరాలనుంచి చీరాలకు తీసుకొనివచ్చియిక్కడ దహన సంస్కారములు గావించిరి. పుల్లయ్యనాయుడుగారికి ఒక్క కుమార్తె, ఒక్క కుమారుడు మనమరాండ్రు తక్కిన బంధు మిత్రులు చాలమంది కలరు గ్రామములలోని ప్రముఖులందరు జాగేశ్వరరావుగారికి కరామర్దనములు అందజేసిరి. నాయుడిగారి కంట్రాక్టు పనులలో అనేకవందలమంది కార్మికులు జీవించుచున్నారు. కార్మికులయందు వీరలయందు నాయుడుగారికి అతి జాలి గలదు. దానధర్మములు చేయుటలో నాయుడుగారు ప్రముఖులు పుల్లయ్యనాయుడుగారియందు కంపెనీ అధికారులకు విడిపోయులకుగూడ చాలా గౌరవముకలదు. నాయుడిగారి ఆత్మకు శాంతికలుగుగాక!

మిత్రులచే ప్రచురింపబడెను.

నిర్ణయించ
ను చెల్లింప
ఉండనవసరం
నాన్ని వెల్లడించ
చున్నది. పరి
నానాన్ని బట్టి వేత
యించినప్పుడు, అదే
న్ రాష్ట్ర, కేంద్ర
లకు కూడా వర్తింప
లో అక్రమము ఏమీ
ప్రభుత్వ పరంగా వున్న
పనిచేసేవారి వేతనాల
లో ఒక సూత్రము,
కంపెనీలపరంగా వున్న
పనిచేసేవారి నియమ
మరొక సూత్రము
ను వర్తించాలి? ప్రభుత్వ
దిలో నేటి తీవ్ర అసం
తృప్తికి ప్రధానకారణం ఇదే.

ప్రాథమిక ఉపాధ్యాయుల బాధ్యతలకు తగ్గట్టుగా వారి వేతనాలు ఏ నాడూ లేవు. ఉపాధ్యాయవృత్తి అంటే అధికారులకు గౌరవంకూడా లేదు. గతిలేక వారు ఉద్యోగాలు చేస్తున్నట్టు, విధిలేక వారికి జీతాలు ఇస్తున్నట్టు అధికారులు భావిస్తూవున్నంతకాలం ప్రాథమికోపాధ్యాయుల స్థితిలో మార్పురాదు. వారి స్థితిలో మార్పు రానంతకాలం విద్యా ప్రమాణం, విద్యార్థులలో క్రమశిక్షణ దిగజారిపోతూవుండకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రెంటి స్థితి ఆందోళనకరంగా వుందని విద్యామంత్రి గ్రహించి వుండవచ్చును. అయితే వారి విధానంమాత్రం ఈ గ్రహింపుకు తగ్గట్టుగాలేదు. జీతాల హెచ్చింపు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ దయాధర్మంపై ఆధారపడి వుంది. ఆరురూపాయల కరువుభత్యం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వ సంకల్పించినది. ఈ కరువుభత్యమైనా ఉపాధ్యాయులకు అందడానికి ఎంతకాలం పడుతుందో తెలియదు. కొన్నిప్రాంతాల్లో నెలజీతాలే సక్రమంగా ముట్టడంలేదు. ఈ విషయమై ఉపాధ్యాయులు లోగడ ఆందోళన చేయగా, నెల నెలా జీతాలు బట్వాడా అయ్యేటట్లు చూడగలమని విద్యామంత్రి వాగ్దానం చేశారు. నిజామాబాదు సమాజవికాస కేంద్రంలో ఐదు మాసాలుగా జీతాలు లేవని ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాలన్నింటినీ విద్యామంత్రి ఇప్పటికంటే ఎక్కువ శ్రద్ధగా పరిశీలించగలరని ఆశిస్తున్నాము.

లెబనాన్ ఎన్నికలలో మోసమూ, కుట్ర

ప్రతిపక్ష నాయకుని ఆరోపణ

బీరూట్, జూన్ 11: లెబనాన్ ఎన్నికలలో ప్రభుత్వపక్షం మోసంతోను, కుట్రతోను, విజయాన్ని సాధిస్తున్నట్లు లెబనాన్ జాతీయ సంఘటన నాయకుడు శ్రీ అబ్దుల్లాయఫ్సే నేడు ఒక ప్రకటన చేశారు.

మన పోరాటం ఇంకా అంతం కాలేదు. ప్రభుత్వం పక్షం మోసం కుట్ర, మన అపజయానికి కారణంఅయినాయి అని ఆయన ఇందులో అన్నారు.

ప్రభుత్వం తరఫున మాట్లాడుతూ లెబనాన్ స్టేట్ మంత్రి శ్రీ యూసఫ్ హిట్టి, ఈ ఎన్నికలు చాలాబాగా జరిగాయని బ్రిటిష్ ఎన్నికలు జరిగినంత స్వేచ్ఛగా జరిగాయని అన్నారు.

అంగ్లో-ఈజిప్షన్ ఆర్థిక సమాలోచనలు

తిరిగి ఎట్టి ఏర్పాట్లు జరగడం లేదు

లండన్, జూన్ 11: లండన్‌నగరంలో తిరిగి ఆంగ్లో ఈజిప్షియన్ ఆర్థిక సమాలోచనలను ప్రారంభించడాన్ని గూర్చి ఇంతవరకు తిరిగి ఎటువంటి ఏర్పాట్లు జరగలేదని, బ్రిటిష్ విదేశాంగ శాఖ ఉద్యోగి నేడు తెలియజేశారు.

ఖర్చుపన్ను మొత్తంపై ఆరువేల మందే చెల్లిస్తారు

ఖర్చులను తగ్గించి పొదుపును ప్రోత్సహించడమే ప్రభుత్వ ఉద్దేశం

న్యూఢిల్లీ, జూన్ 11: సంవత్సరానికి 24,000 రూపాయలు మించి ఖర్చు చేసేవారందరూ ఖర్చుపన్ను చెల్లింపవలసి ఉంటుందనీ, ఇలాంటివారు దేశం మొత్తం మీద ఆరువేలమంది కంటే ఎక్కువ వుండరనీ కేంద్రప్రభుత్వం అధికార ప్రకటన వెల్లడిస్తున్నది. ఈ ఖర్చు పన్ను కంపెనీలకు వర్తించదు. ఆరవై వేల రూపాయలు అంతకుమించి పన్నువిధింపుకు తగ్గ ఆదాయం వున్న వ్యక్తులకూ, హిందూ అవిభక్త కుటుంబాలకు మాత్రమే ఈపన్ను వర్తిస్తుంది. అంతేగాదు. ఈ పన్ను కేవలం స్వంత ఖర్చులమీదనే ఉంటుందిగనుక, వృత్తి, వ్యాపార నిర్వహణలో అయ్యేఖర్చులకు కూడా ఈ పన్ను వర్తించదు. దాన ధర్మాల క్రింద, పెట్టుబడులు, పొదుపు క్రింద ఉండే ఖర్చులు కూడా ఈ పన్నునుంచి మినహాయింపు పడగలవు. మోటారుకార్లు, ఇంటిసామాను మొదలయినవాటిపై అయ్యే ఖర్చును అయిదు సంవత్సరాలపై పంచడంవల్ల ఈ ఖర్చులో అయిదోవంతుమీద మాత్రమే పన్ను వసూలుచేస్తారు. స్వంత ఉపయోగానికి దిగుమతి చేసుకొనే వస్తువుల కయ్యే ఖర్చును, సుంకములనూ మినహాయించడం జరుగదుగాని ఇతర పన్నులన్నింటినీ, ఖర్చు పన్నుతోసహా ఖర్చు మొత్తాన్ని నిర్ణయించే సందర్భంలో మినహాయిస్తారు.

ఖర్చులను పైవిధంగా సడింపు చేసిన తరువాత వచ్చే ఖర్చు మొత్తం, కుటుంబంలో ఉన్నవారి సంఖ్యనుబట్టి స్వంత ఖర్చులక్రింద తీసివేసే మొత్తాన్ని మించి ఉన్నప్పుడే ఖర్చుపన్నును చెల్లింపవలసి ఉంటుంది. అంటే ఒక వ్యక్తికి (భార్య ఉంటే భార్యతోసహా) స్వంత ఖర్చుల క్రింద 24,000 రూపాయలను తీసివేస్తారు. సంతానం ఉంటే ఒక్కొకరికి అయిదువేల రూపాయల వంతున తీసివేస్తారు. అయితే ఈ సంతానం జీవనానికి తండ్రిమీద ఆధారపడి ఉన్నంతవరకే ఈ మినహాయింపు ఉంటుంది. ఈ విధంగా ఒక వ్యక్తికి భార్య, ఇద్దరు పిల్లలు ఉంటే, అతని స్వంతి ఖర్చులు సంవత్సరానికి 34000 రూపాయలు మించనంతకాలం ఖర్చుపన్నును చెల్లింపనవసరం లేదు. అలాగే ఒక హిందూ అవిభక్త కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు, ఒక్కొక్కరికి ఇద్దరు పిల్లలు ఉంటే ఆ కుటుంబ స్వంతఖర్చులు సంవత్సరానికి 54,000 రూపాయలకు మించి ఉండకపోతే ఖర్చుపన్నును చెల్లింపనవసరం లేదు.

ఖర్చులు తగ్గించుకొని, ఆదాయాన్ని పద్దినియోగం చేసుకుంటూ డబ్బు కూడబెట్టుకొనే అలవాటును ప్రోత్సహించడమే ఖర్చుపన్ను ఉద్దేశ్యం అని ప్రభుత్వం ప్రకటన విడుదలిస్తున్నది.

పన్ను విధించడం, విధించినపన్నును రాబట్టడం, వీటిపై అప్పీలు అన్నీ ఆదాయపు పన్ను చట్టంక్రింద ఉన్నట్లే ఉంటవి. ఆదాయపు పన్ను అధికారులే, ఆదాయపు పన్నును నిర్ణయించి విధించే సందర్భంలోనే ఈఖర్చుపన్నునుకూడా నిర్ణయించి విధిస్తారు. 1957-58 వ సంవత్సరంలో అయిన ఖర్చులమీద పన్ను వసూలుచేస్తారు గనుక, పన్ను చెల్లింపు 1958-59 వ సంవత్సరంనుంచే ప్రారంభం అవుతుంది. (యు. పి. ఐ)

అవామీలీగ్ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలు

మాజీ మంత్రుల విమర్శ

ఢాక్కా, జూన్ 11: ప్రస్తుత అవామీలీగ్ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అనుసరించడం ప్రారంభిస్తోందని బహిరంగ సభలో మాట్లాడుతూ తూర్పు పాకిస్తాన్ మాజీ ముఖ్యమంత్రి అబు హుస్సేన్ సర్కార్ హెచ్చరించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రస్తుత అవామీలీగ్ ప్రభుత్వం నాశనం చేస్తోందనీ, అందువల్ల ఈప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరపాలనీ పాకిస్తాన్ కృషీక్ శ్రామికపార్టీ అధ్యక్షుడు, మాజీ విదేశాంగ మంత్రి అయిన శ్రీ హమీదుల్ హక్ చౌదరీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పశ్చిమ పాకిస్తాన్ ప్రజలకు తూర్పుపాకిస్తాన్ ఒక హెచ్చరికవంటిదనీ, అందువల్ల ఇక్కడిప్రజలు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలనీ అన్నారు.

రాష్ట్రాలకు స్వయంపాలనాధికారం ఈయాలంటూ, పాకిస్తాన్ సమాఖ్యగానే ఉండాలనీ, ఐతే రాష్ట్రాలకు విశేషమైనంతవరకూ అధికారం ఈయాలనీ అన్నారు.

పూర్తి స్వయంపాలనాధికారం కోసం ప్రచారం చేసేముందు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల రక్షణకోసం ప్రజలలో విరివిగా ప్రచారం చేయవలసిందని అవామీలీగ్ నాయకులకు, ముఖ్యంగా మౌలానా భసానీకి ఆయన విజ్ఞప్తి చేశారు. తమ నాయకుడు శ్రీ సురావర్దీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించకుండా ఉండేటట్లు చూడడమే ఈనాయకుల ప్రాథమిక కర్తవ్యం అన్నారు. పరిహద్దులలోని ప్రజల కష్టాలను, ఇక్కట్టులను ప్రభుత్వం పరిశీలించాలన్నారు.

కాశ్మీర్ పరిష్కారానికి పాకిస్తాన్ పథకం?

పత్రికలలో వార్తలు: శ్రీ నూన్ ఖండన

కరాచీ, జూన్ 11: కాశ్మీర్ సమస్యా పరిష్కారం నిమిత్తం ఒక పథకాన్ని తయారుచేసుకొని, దాన్ని గూర్చి లండన్‌లోను, అమెరికాలోను చర్చలు సాగించడానికి పాక్ విదేశాంగ మంత్రి లండన్‌కు, వాషింగ్టన్‌కు పోతున్నట్లు, కొన్ని విదేశ వార్తాసంస్థలు తెలియజేస్తున్నాయిగాని, శ్రీ నూన్ నేడు ఈ వార్తలు నిజంకాదని ఖండించారు.

శ్రీ నూన్ అమెరికాకు ప్రయాణమై పోతూ లండన్‌కు, నేడుబయలుదేరారు. ఈ సందర్భంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తాను లండన్‌లో నాలుగురోజులు వుంటానని, ఆ నాలుగురోజుల్లోను బ్రిటిష్ ప్రధానమంత్రి, విదేశాంగమంత్రులతో మాట్లాడతానని శ్రీ నూన్ విశదం చేశారు.

ఆ అనంతరం న్యూయార్క్‌కుపోయి అక్కడ భద్రతా పరిషత్తులో సభ్యత్వం వున్న రాజ్యాల ప్రతినిధులను కలుసుకొని మాట్లాడి, తిరిగి కామన్వెల్త్ ప్రధానుల సమావేశంనాటికి లండన్‌కు చేరుకుంటానని చెప్పారు.

భద్రతాసంఘంలో జారింగ్ నిషేధిక చర్చకు వచ్చినప్పుడు కాశ్మీర్ సమస్యా పరిష్కారానికిగాను పాకిస్తాన్ ఒక పరిష్కార పథకాన్ని ప్రతిపాదిస్తుందని దాన్నిగూర్చి చర్చించవలసిందని కోరుతుందని, విదేశ వార్తల సంస్థలుకొన్ని ప్రచారంలోకి తెచ్చిన వార్తలసంగతి ఏమిటనగా, "అది నిజంకాదు" అని శ్రీ నూన్ అన్నారు. తాను ఎటువంటి ప్రతిపాదనలను వెంటబెట్టుకు పోవడం లేదనిగూడా ఆయన చెప్పారు.

ఆ విదేశ వార్తాసంస్థలు, శ్రీ నూన్ ఈ ప్రతిపాదనలను వెంటబెట్టుకు పోతున్నాడని, వీటినిగూర్చి లండన్‌లోను, అమెరికాలోను చర్చిస్తాడని కూడా తెలియజేస్తున్నాయి.

శ్రీ నూన్‌తో పాకిస్తాన్ విదేశాంగ శాఖ సమిష్టి కార్యదర్శి శ్రీ హందానీ, కాశ్మీర్ వ్యవహార సమాచారశాఖ డైరెక్టరు శ్రీ జియా ఉల్ ఇస్లాంలు కూడా పోతున్నారు.

ప్రభుత్వ పరిశ్రమలు వ్యాపారుల అధీనం

పాకిస్తాన్ ప్రభుత్వ చర్య

జెనీవా, జూన్ 11: ప్రభుత్వ, వ్యాపార రంగాల పోటీలో వ్యాపార రంగమే నిలుస్తుందనీ, పాకిస్తాన్ ప్రభుత్వం ప్రారంభించిన పరిశ్రమలను వ్యాపారస్తుల అధీనం చేయడమే ఇందుకు ఉదాహరణ అనీ అంతర్జాతీయ కార్మిక మహాసభలో మాట్లాడుతూ పాకిస్తాన్ పారిశ్రామిక యజమానుల ప్రతినిధి శ్రీ యం. ఇస్మైల్ అన్నారు. 57-58 వ సంవత్సరం బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ పాకిస్తాన్ ఆర్థిక మంత్రి చేసిన ప్రసంగాన్ని ఆయన పేర్కొంటూ, దేశీఆర్థికాభివృద్ధికి పారిశ్రామిక రంగంలో వ్యాపారస్తులే ప్రముఖ పాత్ర వహించాలని ప్రభుత్వ విధానం అన్న విషయాన్ని తెలిపారు.

రాజమండ్రి కాగితాల మిల్లు కార్మికులు

సమ్మె చేయవలసి వస్తుందని హెచ్చరిక

రాజమండ్రి, జూన్ 10: న్యాయమైన తమ కోరికలను ప్రభుత్వం మన్నించకపోయే పక్షాన ఈ నెల 24 వ తేదీ నుంచీ సమ్మె జరపవలసి ఉంటుందని నిన్న సాయంత్రం జరిగిన బహిరంగసభలో పట్టణ కాగితాల మిల్లు కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సభకు శ్రీ మంచిరాజు చంద్రశేఖరం అధ్యక్షత వహించారు. దాదాపు 600 మంది కార్మికులు పాల్గొన్నారు. శ్రీ యుతులు ఎ. బి. రమణయ్య, పి. వెంకటేశ్వరరావు, బి. సూర్యనారాయణ, జి. ఎస్. బాలాజీదాస్, జె. సూర్యారావు ప్రభృతులు కార్మికుల కష్ట నష్టాలనుగూర్చి ప్రసంగించారు.

ప్రభుత్వం ఇటీవల కరువుభత్యం పెంచుతూ చేసిన నిర్ణయాన్ని తమకు కూడా వర్తింప చేయాలనీ, గత సంవత్సరం ఇవ్వవలసిన బోనస్ సొమ్మును వెంటనే పంచాలనీ, వేతనాల నిర్ణయంలో పెరుగుదలకు అవకాశం కలిగించాలనీ, ప్రావిడెంట్ ఫండ్, జబ్బు చేసినప్పుడు జీతంతోసహా సెలవు మొదలైన సౌకర్యాలు కలిగించాలనీ మహాసభలో విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

నెహ్రూ విదేశ పర్యటన

నెల రోజుల కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 11: రెండు మిత్రదేశాలతోపాటు రాజ్యాల్లోను, కొన్ని అరబ్ రాజ్యాలలోనూ, మొత్తం నెల రోజుల పాటు పర్యటించేందుకు భారతి ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ శుక్రవారంనాడు ఢిల్లీనుండి బయలు దేరుతున్నారు.

జూన్ 15 నుంచి 25 దాకా డెన్మార్క్, ఫిన్లండు, నార్వే, స్వీడన్ దేశాలలో గడుపుతారు. యూరప్‌కు వెళ్లేటప్పుడు జూన్ 14 రాత్రి సిరియా రాజధాని డమాస్కస్‌లో మకాం చేస్తారు.

ఈ స్కాండినేవియా దేశాలలో పర్యటన ముగించుకొని, జూన్ 26 వ ప్రారంభమయ్యే కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు లండన్ చేరుకొంటారు. ఈ సమావేశం అవంతరం జులై 8 వ లండన్ నుంచి బయలుదేరుతారు. హాలండులో రెండు రోజులుంటారు. స్వదేశానికి తిరిగి వచ్చేటప్పుడు మూడాకా రాజధానియైన ఖార్టూంలోనూ, ఈజిప్టు రాజధానియైన కైరోలోనూ, శ్రీ నెహ్రూ ఆగుతారు.

స్కాండినేవియా దేశాల్లో పర్యటన

పరస్పర సుహృద్భావాభివృద్ధికై శ్రీ నెహ్రూ, స్కాండినేవియా, నెదర్లాండ్ దేశాలను సందర్శిస్తున్నారు. సైనికంగా బలహీనమైన చిన్న దేశాలు ప్రపంచ వ్యవహారాలలో ప్రధానమైన పాత్ర నిర్వహిస్తూన్న యీ సమయంలో, నెహ్రూ యీ దేశాలకు వెళ్ళడాన్ని, యిక్కడ ముఖ్యంగా గమనిస్తున్నారు. ప్రజలకు సాంఘికంగా భద్రతే సమకూర్చడంలో స్కాండినేవియా దేశాలు చక్కని వ్యవస్థలు నిర్మించుకొన్నాయి. ఆ దేశాలలో సహకార సంస్థల అభివృద్ధి జగత్ప్రసిద్ధము. మన పంచవర్ష ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని, వీటన్నిటినీ శ్రీ నెహ్రూ స్వయముగా చూస్తారు.

కామన్వెల్తు సమావేశం

ఈజిప్టుపై, బ్రిటన్ ఫ్రాన్స్ ఇజ్రేలీల దండయాత్ర ఫలితంగా, కామన్వెల్తు రాజ్యాల మధ్య యేర్పడిన పొరపులను దిద్దుతిన్ని సంబంధాలను, బాగు చేయడానికి, కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ప్రయత్నం జరుగుతుంది. బ్రిటన్ ఈ జిప్టుల మధ్య మళ్ళీ మామూలు సంబంధాలు యేర్పడడానికి తాము తీసుకొంటున్న చర్యలేమిటో ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్ వివరించవచ్చు. ఈ సమావేశంలో భారత రాజ్యం మొట్టమొదటి సారిగా పాల్గొంటున్నది. ఆసియా ఆఫ్రికా రాజ్యాల ప్రాముఖ్యం క్రమేపీ పెరుగుతూ, కామన్వెల్తు తనపురోగమనంలో, ఒక ప్రధాన ఘట్టం చేరుకొంటున్నదని చెప్పవచ్చు.

కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో రష్యా చైనాలతో పశ్చిమరాజ్యాల సంబంధాలు, పశ్చిమాసియా సమస్యలు, కామన్వెల్తు అభివృద్ధి, ఐరోపా సమష్టి వ్యాపారసంస్థ—యీ మొదలయిన విషయాలన్నీ చర్చకు వస్తాయని తెలుస్తున్నది.

తిరిగి వచ్చేటప్పుడు, శ్రీ నెహ్రూ ఈజిప్టు అధ్యక్షుడైన నాసర్‌ను కలుసుకొంటారు. కామన్వెల్తు ప్రధానుల చర్చల దృష్ట్యా, పశ్చిమాసియా దృక్పథానికి, పాశ్చాత్యుల దృక్పథానికి ఎంత అంతరం ఉన్నదీ, అరబ్ జాతీయ లక్ష్యాలు ఏమిటో యివన్నీ నెహ్రూ అంచనా వేయగలుగుతారు. జోర్డాను లోనూ, యితర రాజ్యాలు, యిటీవలి సంఘటనలవల్ల, అరబ్ రాజ్యాలు ఎలాంటి కష్టాలు తెలుర్కొనవలసివస్తున్నదీ కూడా శ్రీ నెహ్రూ గ్రహించగలుగుతారు.

సైప్రస్‌లో అమెరికన్ విమానబలం తిష్ట

నికోసియా, జూన్ 10: అమెరికన్ విమాన దళాలు సైప్రస్ నైరుతి ప్రాంతంలో, బ్రిటిష్ విమాన బలాల ఆధీనమైన విమానాశ్రయం వద్ద మకాం పెట్టుకోబోతున్నాయని సైప్రస్‌లోని గ్రీక్ వార్తా పత్రికలు వెల్లడించాయి. ఒక నెల రోజుల్లో అమెరికన్ విమాన బలాలు అక్కడికి వస్తాయట.

కరువుభత్యంలో రు 6 పెరుగుదల

ఇవ్వనందుకు రాజమండ్రి ఉద్యోగుల నిరసన

రాజమండ్రి, జూను 10: రు 100 లోపు జీతాలు సంపాదించే నాన్‌గెజెటెడ్ ఉద్యోగులందరకూ కరువుభత్యం క్రింద మరో రు 6 లు ఇవ్వాలనిరాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని విద్యుచ్ఛక్తిశాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులకు వర్తింపచేయనందుకు నిరసనగా శాఖలో ఇక్కడ పనిచేస్తున్న వారు యీనెల మొదటివారంలో తీసుకోవలసిన మే నెల జీతాలు తీసుకోవటానికి నిరాకరించారు. (స్వ. వి.)

నర్సుల వృత్తిలో కూడా జాతిభేదం

దక్షిణాఫ్రికా ప్రభుత్వ శాసనం

కేప్‌టౌన్, జూన్ 11: దక్షిణాఫ్రికాలో నర్సింగ్ వృత్తిలోకూడా జాతి భేదాన్ని ప్రవేశపెడుతూ, ప్రభుత్వం యీరాత్రి ఒక బిల్లు తెచ్చింది.

ఈవృత్తిలో జాతి భేదాన్ని పాటించడానికి ఇప్పుడున్న శాసనం చాలడం లేదని, అందుచేత, యీకొత్త బిల్లు అవసరమైందని, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ జాన్ విల్జోయెన్ చెప్పారు.

దేశంలో నర్సింగు వృత్తిని తన అదుపులో ఉంచుకొనే చట్టబద్ధమైన సంస్థలో సభ్యత్వం యీ బిల్లు ప్రకారం కేవలం తెల్లజాతివాళ్ళకే లభిస్తుంది. ఈ తెల్లజాతి నర్సులంతా ప్రత్యేకం సంఘాన్ని యేర్పాటు చేసుకొనవీలు ఉంటుంది. రంగుజాతులనర్సులుఆఫ్రికన్ నర్సులు-వీళ్లకు సలహా సంఘాలుమాత్రం ఉంటాయి. వీళ్లంతా తెల్లజాతి నర్సులతో సంబంధం పెట్టుకోకుండా, విడిగా సమావేశాలు జరుపుకోవాలి. తెల్లజాతి నర్సులు యేనిర్ణయాలు చేసినా, అవి అన్నీ నర్సుల సంఘం అధికారికంగా చేసిన నిర్ణయాలుగా చెల్లుబాటు అవుతాయి.

నర్సింగ్ వృత్తి వ్యవహారం చూచే చట్టబద్ధమైన సంస్థ, తెల్లజాతి నర్సులకు రంగుజాతి నర్సులకు, వేటువేరు దుస్తులను బాడ్జీలను నిర్ణయించే అధికారం, యీ బిల్లువల్ల లభిస్తుంది.

పార్లమెంటులో, యీ బిల్లుకు యునైటెడ్ పార్టీ తరఫున డా॥ జాకీడి వీర్, ఒక సవరణ ప్రతిపాదించారు. అందులో ఇలా ఉన్నది.

"ఈబిల్లువల్ల నర్సు శిక్షణలో వివక్షత పాటించడానికి తుదకు యీవృత్తి ప్రమాణాలు క్షీణించి పోవడానికి అవకాశం కలుగుతుంది; అంతేగాక ఒక వృత్తికి సంబంధించి యేర్పడిన సంఘం స్వాతంత్ర్యాన్ని యీబిల్లు పరిమితం చేస్తున్నది. తమ వృత్తికి సంబంధించిన సంఘంలో, రంగుజాతుల నర్సులు-సంపూర్ణమైన యోగ్యత కలిగినవాళ్లూనే వీలులేకుండా చేస్తున్నది. కాబట్టి యీబిల్లు ద్వితీయ పఠనాన్ని ఆపాదించడానికి యీ పార్లమెంటు నిరాకరిస్తున్నది".

పార్లమెంటు ప్రేక్షకుల స్థానాలన్నీ నర్సులతో నిండిపోయాయి.

ఇంజనీరింగ్ కళాశాలలు

అదనంగా 200 మందికి ప్రవేశం

హైదరాబాదు, జూన్ 11: ఆంధ్రప్రదేశ్‌లోని ఇంజనీరింగ్ కళాశాలల్లో, యీసంవత్సరం అదనంగా 200 మంది విద్యార్థులను చేర్చుకొంటారు.

ఆంధ్ర ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఇంజనీరింగ్ కళాశాలల్లోను, అనంతపురం కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలల్లోను యిందుకు అవకాశం కల్పిస్తున్నారు.

ఉస్మానియావిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలల్లో అదనంగా 180 మందిని చేర్చుకోవడానికి యిదివరకే నిర్ణయమైంది. ఇందుకు కేంద్రప్రభుత్వం రు 86 లక్షలు ధనసహాయం ఇస్తానన్నదికూడా. ఈ180 మందినిచేర్చుకొంటే యీ ఒక్క కళాశాలలోనూ 280 మంది విద్యార్థులకు అవకాశం యేర్పడుతుంది.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం, కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల వీటిల్లో మొత్తం 70 మందిని అదనంగా చేర్చుకొంటారు.

తాడిపత్రి విద్యుచ్ఛక్తి శాఖ ఉద్యోగుల నిరసన

తాడిపత్రి, జూన్ 8: రు 100 లోపు జీతాలు సంపాదించే ఉద్యోగులకుమరో రు 6 లు కరువు భత్యం పెంచాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని తమకు వర్తింపచేయనందుకు ఇక్కడ విద్యుచ్ఛక్తి శాఖలో "అపరేషన్ సబార్డినేట్" ఉద్యోగులు పనిచేస్తున్న వారు నిరసన సూచనగా మే నెల జీతాలు తీసుకోవటానికి నిరాకరించారు.

అల్జియర్స్‌లో ఫ్రెంచి దౌర్జన్యచర్యలు

అనేకమంది మరణం: అరబ్బులఅధిక్షేపణ: డల్లెస్ వైఖరి

అల్జియర్స్, జూన్ 11: అల్జియర్స్‌లో వందలకొలది ఫ్రెంచి యువకులు, కాడీలై, రోడ్లపెంట పోతున్న కార్లను పడగొట్టారు: ఇళ్ల తలుపులు పగలకొట్టారు; ముస్లింలను ఇష్టంవచ్చినట్లు తన్నారు. ఈ అన్ని దుష్టకార్యాల ఫలితంగా ఐదుగురు ముస్లింలు, ఒక యూరోపియన్ మహిళ చనిపోయారు. అనేకమంది ముస్లింలు క్షతగాత్రులయినారు. తెల్లవాళ్లు మాత్రం 8 మంది గాయపడ్డట్టు తెలుస్తోంది. 100దుకాణాలు నిర్ధామదామం అయిపోయినాయి. 12, 15 బళ్ళు తగులబడ్డాయి. అధికారులు 200 మందిని అరెస్టు చేశారు. నగరంలో కర్ఫ్యూ విధించబడింది.

మొన్న ఆదివారం వాడు బాటు బాంబు ప్రయోగం వల్ల 8 మంది ఐరోపావాళ్ళు చనిపోయారు. వారి అంత్యక్రియలు ఇవ్వాళ్ళ జరుగుతున్నాయి. అవి ఇట్లా జరిగాయి. ఇది అంతా చూచి, ఫ్రెంచి అధికారులు 8 వేల సైన్యాన్ని నగరంలోకి అన్నికీలక ప్రదేశాలలోను కాపలాలు పెట్టారు. అయినా ఫ్రెంచీ యువసామ్రాజ్య వాదులు మూకలు మూకలుగా బయలుదేరి, నగరాన్ని నానాపాడు చేశారు. పోష్టాఫీసును మూయించి వేశారు. కార్లను తీసుకపెట్టారు. ముస్లింలలో తగాదాలు పెట్టుకొని వారిని నానా బాధలు పెట్టారు.

12 మంది మరణించారు

రాత్రికి అందిన వార్తలనుబట్టి ఈ అల్లర్లలో 12 మంది ముస్లింలు చనిపోయినట్లు, 11 మంది గాయపడినట్లు అధికారులు ప్రకటిస్తున్నారు. ఫ్రెంచివాళ్లు అల్జీరియా [illegible] పాడిస్తూనే వున్నారు.

"ఫ్రెంచివారిది" అంటూ [illegible] చేస్తూ, పట్టణం అంతా [illegible] పిస్తోళ్లు, పేలుస్తూ తిరిగారు. [illegible] అరబ్బులల్లా, ముక్కలు [illegible] దాదాపు 100 దుకాణాలు [illegible] కొట్టారు.

అరబ్ రాజ్యాల అధిక్షేపణ

అల్జీరియాలో [illegible] ఫ్రెంచివారి ఈ దుర్మార్గ [illegible] దురంతాలను గూర్చి [illegible] అరబ్ రాజ్యాల రాయబారులు [illegible] అమెరికా విదేశాంగశాఖకు, [illegible] క్షేపణను తెలియజేశారు. శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్‌తో మాట్లాడారు.

డల్లెస్ ధర్మపన్నాలు

అల్జీరియాలో ఏమి జరుగుతున్నా, తమకు అక్కడ ప్రమేయం పెట్టకోవాలని లేదని శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

అరబ్ రాజ్యాల రాయబారులు వచ్చి, అమెరికా ఇచ్చిన ఆయుధాలను, ఫ్రాన్సు అల్జీరియాలో వాడకుండా చూడాలని, తిన్నకోరనని, ఇటువంటి రాజకీయమైన చరకలు పెట్టడం మీకు ఇష్టమేనా అని తాను వారిని అడిగానని, వారు ఆలోచించి ఇష్టంలేదన్న అభిప్రాయానికివచ్చినట్లు తనకుతోచిందనిగూడా ఆయన చెప్పారు. అంటే, ఒక్కమాటలో, ఫ్రెంచివారు, అల్జీరియాలో, అమెరికా ఆయుధాలను ఉపయోగిస్తున్నా, అమెరికా మాత్రం కూర్చుంటుందని చెప్పారు.

కృష్ణలీలా తరంగిణి

ఆకాశవాణి ప్రత్యేక కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 12: భారత ఆకాశవాణి రేపురాత్రి 9-30 గంటలకు ఢిల్లీ ఎ. కేంద్రం నుంచి శ్రీనారాయణ తీర్థులు రచించిన కృష్ణలీలా తరంగిణిని నాటకంగా ప్రసారం చేస్తుంది.

కార్యక్రమాన్ని భారత ఆకాశవాణి కేంద్రాలన్నీ రిలే చేస్తాయి.

ఈజిప్టు మాజీ అధ్యక్షునికి 10 ఏళ్ల శిక్ష

లండన్, జూన్ 10: ఈజిప్టు అధ్యక్ష పదవినుంచి తొలగించిన జనరల్ అబ్దుల్ నజీబ్‌కు 10 ఏళ్లు గృహ నిర్బంధ శిక్ష విధించబడినట్లు, జనరల్ నాసర్ అమెరికన్ విలేఖరి విలియం అట్‌వుడ్‌కు తెలియజేశాడట. ఈ సంగతి యివాళ డెయిలీ ఎక్స్‌ప్రెస్ ప్రచురించింది. అయితే ఈ శిక్ష ఎప్పుడు విధింపబడిందీ తెలుపలేదు.

విజయవాడలో శీతజ్వరం విజృంభణ

(1 వ పేజీ తరువాయి)

నగరంలోని వివిధపాఠశాలలను విద్యాలయాలను జూలై 1 వ తేదీ వరకూ తెరువరాదని మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

నిన్న నగరంలో 50 మంది రోగులను ఆసుపత్రులలో చేర్చారు. సంచార వైద్యదళం వేయిమంది జ్వరపీడితులకు మందులు నిచ్చింది. క్రిందటి నెల 19 వ తేదీనుండి ఈ నెల పదవ తేదీవరకు నగరంలో ఈవ్యాధిపోకినట్లు తెలిసిన వారిసంఖ్య 41,575 అని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు.

బెంగుళూరులో

బెంగుళూరులో నిన్న 500 మందికి ఈజ్వరం వచ్చింది. వీరితో ఈజ్వర పీడితులసంఖ్య సుమారు మూడువేలు అయింది. ఈజ్వరం పరిస్థితిని శ్రద్ధగా పరిశీలిస్తున్నామనీ, ఇంకా ఇదివ్యాప్తి చెందితే పాఠశాలలన్నిటినీ మూసివేయించేందుకు చర్యతీసుకుంటామని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి తెలిపారు.

ఢిల్లీలో మరొకరి మరణం

ఢిల్లీలో నిన్న మరొకరు శీతజ్వరం వల్ల మరణించారు. ఈమరణంతోకలిపి, ఇక్కడ ఇంతవరకూ ఇద్దరు చనిపోయారు. పోమవారంనాడు రకికి ముందికి ఈవ్యాధి పోకింది. ఢిల్లీ, పరిసరాలలో కలిసి నిన్నటివరకూ 26,030 మందికి ఈ జ్వరం పోకింది. నిన్న 8902 మందికి ఈ జ్వరం వచ్చింది. ఆసుపత్రులలో పనిచేసే 11 మంది వైద్యులు, ఇరవై మంది నర్సులుకూడా ఈ జ్వరానికి గురి అయ్యారు. తపాలాఫీసులలో పని చేసేవారికి జ్వరంరావడంవల్ల నగరంలో ఒక్కసారే ఉత్తరాలబట్వాడా జరిగింది. సినిమా హ

వి. బి. ఎన్. కాలేజి, నిడుబ్రోలు.

కాలేజీతిరుగా 17-6-57న తెరువబడును.

కోర్సులు : ప్రీ యూనివర్సిటీకోర్సు.

పార్టు I :-ఏ : ఇంగ్లీషు.

బి : తెలుగు లేక హిందీ.

పార్టు II :-ఈ క్రింది సబ్జక్టుల కలయిక.

గ్రూప్ ఎ : (1) లేక్చర్, (2) ఫిజికల్ సైన్సు.

గ్రూపు బి : (1) వరల్డు హిస్టరీ-సివిక్స్ అండ్ సిటిజన్ షిప్ అండ్ మోడరన్ గవర్నమెంట్సు ఆఫ్ ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, (2) ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్సు అండ్ ఎలిమెంట్సు ఆఫ్ ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, (3) ఎకనమిక్స్ అండ్ జాగ్రఫీ.

బి. ఏ. (పాస్)

పార్టు I ఇంగ్లీషు.

పార్టు II తెలుగు లేక హిందీ.

పార్టు III గ్రూప్ iv హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (హిస్టరీ మెయిన్) గ్రూప్ v హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (ఎకనమిక్స్ మెయిన్.)

తేది 15, సోమవారం నుండి ప్రవేశములు ప్రారంభమగును. ప్రాస్పెక్టస్ అండ్ అప్లికేషను ఫారములు కావలసిన వారు 25 నయా పైసలు రొకముగా లేక స్టాంపులుగా చెల్లించి ప్రిన్సిపాలుగారి నుండి పొందవచ్చును.

సెక్రటరీ, అండ్ కరస్పాండెంటు.

కావలెను

మెడికల్ రెప్రజెంటేటివులుగా పని చేయుటకు 25 సం॥ల వయస్సుకు లోబడియుండు కెమిస్ట్రీ లేక ఫార్మసీ పట్టభద్రులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులో విద్యాయోగ్యతలు, వయసు, నివాసస్థానము, వంశ వివరములు, కావలసిన జీతము, తెలుపుచూ, 150 పదములకు మించకుండా ఒక చిన్న వేరాలో దరఖాస్తుదారు యొక్క వృత్తిని రెండుకు రెండున్నకొన్న దియు తెలుపుచూ, బాక్సు నెం. 1249. C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కి వ్రాయగోరదమైనది.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, బెజవాడ వారు యీ క్రింది పనులకు 6-7-1957 తేదీవరకు సీలు చేసిన సర్టిఫికేటు టెండర్లు కోరుచున్నారు.

1-7-1957 తేదీనుండి పి. అండ్ డబ్ల్యు శాఖలలో రాతికంకర ప్రోగు చేసి గట్టిపోయుటకు:

1. టెండరు ఒకటేలేక అంతకంటే యెక్కువ జోనులకు తన కాంట్రాక్టులు తెలపుటకు [illegible] సూపరింటెండెంటు [illegible] నిర్ణయించిన ఫారములు [illegible] టికి రు. 5/-(అయిదు రూపాయలు మాత్రము) చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3వారికి [illegible] దక్షిణరైల్వేమీద యే స్టేషన్ గాని చెల్లించి పొందిన రశీదు [illegible] చేసి డివిజనల్ సూపరింటెండెంటు, వర్క్సు బ్రాంచి, దక్షిణ రైల్వే, బెజవాడవారి ఆఫీసునుండి పొందగలరు. టెండరు ఫారమునకు చెల్లించిన మొత్తము తిరుగు యివ్వబడదు.

[illegible] టెండరు ఫారము యితరులకు [illegible] కూడదు.

[illegible] టెండరువంట ప్రతి టెండరు [illegible] ఇన్కంటాక్సు చెల్లించిన సర్టిఫికేటు దాఖలు చేయవలెను. చెల్లించవలసిన పన్ను లేనంతట ఆ విధమైన అధికారపత్రము లేక ఇన్కంటాక్సు ఆఫీసరు సంతకము గల సఫలుగాని దాఖలు చేయవలెను.

6. 4-7-1957 తేదీన మధ్యాహ్నం 3 గం॥లకు పైన టెండరు ఫారములు యివ్వబడవు.

7. బయానా మొత్తము రు. 1,000 చీఫ్ క్యాషియర్, మద్రాసు, లేక స్టేషన్ సూపరింటెండెంటు, బెజవాడ వారికి చెల్లించి పొందిన రశీదు టెండరుకు జతపర్చవలెను. టెండరుకు డిమాండ్డ్రాఫ్ట్ గాని చెక్కుగాని జతపర్చి పంపరాదు.

8. టెండర్లు 8-7-57 తేదీన మ॥ 2 గంటలకు తెరువబడును.

9. బయానా మొత్తము రు-7-57 తేదీన మ॥ 3 గం॥ల పైగా అంగీకరింపబడదు.

10. డివిజనలు సూపరింటెండెంటు గాక యే కారణములు తెలుపకనే ప్రతి టెండరునుగాని లేక టెండరులోని భాగమును గాని నిరాకరించు అధికారము రిజర్వు చేసికొని యున్నారు. మరియు తక్కువ టెండరును గాని అందులో భాగమునుగాని అంగీకరించు బాధ్యత కూడా వహింపరు.

లోకవిఖ్యాతమైనది

తిట్టిన్నా—తిట్టి ప్రశంసలతో సర్వసాధారణమైన మరుక్షణ తర్మన్నాదులు విషయంలోనూ అత్యంత మరకటంగా, దురుపుగా కనికిరుగల మలబద్ధకం, పనకం, పనకం, గడ్డ, విస్తరించిన మరుగు పర్మత్తి పరుగు, చలికాలపు పరుగు, దేహము కాస్తు పరుగులు, తక్కువ కుదుపులు, మూలవ్యాధి మలబద్ధకం తక్కువపనము, ప్రసవము, మంటలు మొదలగునవి వివరణలో అనేకమైనవి, చిత్రిస్తాను, మూలవ్యాధివిషయంలో లోక ప్రసిద్ధిగాంచు హెచ్చెలాను నిర్మాత్మపరి తయారు కొనుడి.

లిచెన్సా

LICHENSA

అన్ని అంగళ్లలోనూ తయారుచేయబడును

ఆహార సమస్యా పరిష్కారానికి కేంద్రప్రభుత్వ పథకం

పంటకు సరసమైనధర లభింపచేస్తూ ఆహార మండలాలు ఏర్పాటుచేయాలని ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 11: కేంద్రమంత్రి మండలి ఆర్థిక ఉపసంఘం ఇవాళ దేశంలోని ఆహారపరిస్థితిని పరిశీలించినట్లు తెలుస్తున్నది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ 14 వ తేదీన యూరప్ పర్యటనకు బయల్దేరుతున్నారు. ఈ లోపునే ఆహారధాన్యాలకు కనీసధరను నిర్ణయించడం, ధరలను అదుపులో వుంచడానికి తీసుకోవలసిన చర్యలను స్థిరపరచడం అవసరం అని భావించి ఆర్థిక ఉపసంఘం నేటి సమావేశంలో ఈ విషయాలను చర్చించినట్లు తెలుస్తున్నది.

అవసరవస్తువుల చట్టాన్ని పన్నెండు రాష్ట్రాలకు వర్తింపచేయడమే గాక, కొన్ని ఆహారమండలాలను కూడా ఏర్పాటుచేయడం ధరలను అదుపులోకి తీసుకురావడానికి అవసరం అని ప్రభుత్వం భావిస్తున్నది. కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జెయిన్ దక్షిణాపథ పర్యటన పూర్తిచేసుకొని రాజధానికి తిరిగివచ్చారు. వీరు ముందు దక్షిణమండల నిర్మాణం గురించి ఆలోచన చేస్తున్నారు. గోధుమలను ఎక్కువగా వాడే ప్రాంతాలను రెండుమూడు మండలాలుగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ఒకటి వుంది. వీరోరులో పరిస్థితులు చాలా ఆధ్వాన్నంగా వున్నందువల్ల అంధ్రాన్ని ఏమండలంలోనూ చేర్చక ప్రత్యేకంగానే వుంచవచ్చును.

ధరలను అదుపులో వుంచడానికి ప్రభుత్వం ఇంతవరకూ మూడుపనులు చేసింది. ఆహారధాన్యాల నిల్వలను వృద్ధి చేసింది. చవుకరుకాణాలను ఎక్కువగా స్థాపిస్తున్నది. ఆహారధాన్యాలపై బుణాలు ఇవ్వడంపై కొన్ని నిర్బంధాలను విధించింది. ఇక ఆహారమండలాలను ఏర్పరచి, వ్యాపారస్థులవద్ద వున్న ధాన్యం నిల్వలను సగటుధరకు విక్రయించాలని శాసించి ధరలను అదుపులో వుంచాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నది. దక్షిణాదిన పరిస్థితులు తృప్తికరంగా వున్నవని శ్రీ జెయిన్ అభిప్రాయం. ఈసంవత్సరం ఆంధ్రలో 8 లక్షల టన్నుల బియ్యం మిగులు వుంటుంది. బొంబాయి, పశ్చిమబెంగాల్, కేరళరాష్ట్రాలకు రెండులక్షల టన్నుల బియ్యం ఎగుమతిఅయినట్లుకన్పిస్తున్నది. వెనుకటి సంవత్సరాలలోవలెగాక ఈ సంవత్సరం మొత్తంనిల్వల్లో నూరింట అరవైవంతులు పంటదారులపరంగానే వున్నట్లు కన్పిస్తుంది. ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలవల్ల ఈ నిల్వలు క్రమంగా విడుదల అవుతున్నది. ఆహారధాన్యాలకు ప్రభుత్వం కనీసధరను నిర్ణయించకుండా వున్నది. అందుకు ముఖ్యకారణం ఉత్పత్తి ఖర్చులకు సంబంధించి సరియైన లెక్కలు లేకపోవడమే.

అందువల్ల ప్రభుత్వం ఆహారధాన్యాలకు కనీసధర నిర్ణయించక, పంటదారులకు "గిట్టుబాటుధర" లభించేటట్లు అవసరమైన చర్యలు తీసుకోవచ్చును. పంటకు సరసమైన ధర లభిస్తే రైతులు ఉత్పత్తిని అధికం చేయగలరని ప్రభుత్వ విశ్వాసం. ఆహారధాన్యాలకు కనీసధర నిర్ణయించడం జాతీయాభివృద్ధి సంఘ సమావేశంలో పరిశీలనకు వచ్చింది. రాష్ట్ర కేంద్రప్రభుత్వ కార్యదర్శుల సమావేశం ఒక్క బియ్యానికే కనీసధరను నిర్ణయించాలని అభిప్రాయపడింది.

వ్యవసాయ లెక్కలు సరిగ్గాలేనందువల్ల ఈ విషయంలో వెంటనే ఒక నిర్ణయానికి రావడం సాధ్యంకావడంలేదు. అందువల్ల ప్రణాళికాసంఘంలోని లెక్కలశాఖణాఖాను ముందు పంపక్రిస్తున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 10: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలలో నిర్వహించిన పరీక్షలలో తేదిగుర నూచించిన రెజిస్టర్ సంఖ్యలు కలిగిన అభ్యర్థులు ఉత్తీర్ణులు అయ్యారు:

బి. ఎస్‌సి. (ఆనర్స్) డిగ్రీ

కెమికల్ టెక్నాలజీ మెయిన్

పార్ట్ 1 కెమిస్ట్రీ

మొదటి తరగతి : 661 మాత్రమే.

రెండవ తరగతి : 660 663 664.

మూడవ తరగతి : 658 659 662 666 673.

పార్ట్ 2 కెమిస్ట్రీ (మెయిన్)

మొదటి తరగతి : 506 508 510 511 514 516.

రెండవ తరగతి : 503 504 505 512 513 515.

మూడవ తరగతి : 507 509.

517 సంఖ్య కలిగిన అభ్యర్థి పరీక్షా ఫలితం తరువాత ప్రకటించడం జరుగుతుంది.

ఫిజిక్స్ కాని, బోటనీకాని, జువాలజీ కాని, లీయాలజీ కాని మెయిన్ :

కెమిస్ట్రీ (సబ్సిడియరీ)

మొదటి తరగతి : 487 490 491 493 494 495 498 499 501 556 558 559 560 562 582 583 584 587 589 592 624 625 626-ఎ 628 630.

రెండవ తరగతి : 488 497 557 585 588 590 591 627 629.

మూడవ తరగతి : 489 492 561 586 593 632 633 634.

500 626 631 సంఖ్యలు కలిగిన అభ్యర్థుల పరీక్షాఫలితాలు తరువాత ప్రకటించడం జరుగుతుంది.

బి. ఫార్మ్ డిగ్రీ

పార్టు 1-కెమిస్ట్రీ

మొదటి తరగతి : 688 690 691 692 693 694 695 696 697.

రెండవ తరగతి : లేరు.

మూడవ తరగతి : లేరు.

687 689 సంఖ్యలు కలిగిన అభ్యర్థుల పరీక్షాఫలితాలు తరువాత ప్రకటించడం జరుగుతుంది.

ఎమ్. ఎస్‌సి. డిగ్రీ

కెమిస్ట్రీ (రీసెర్చి)

మొదటిఏడాది పరీక్ష

మొత్తం పరీక్ష-లేరు.

జర్మన్ అనువాదంలో మాత్రం 720 721.

ఎమ్. ఎస్‌సి. డిగ్రీ

జనరల్ సర్జరీ

551 మాత్రం.

546 552 561 564 సంఖ్యలు కలిగిన అభ్యర్థుల పరీక్షాఫలితాలు తరువాత ప్రకటించడం జరుగుతుంది.

స్పెషల్ సబ్జెక్ట్ ఆఫ్తాల్మాలజీతో

పార్టు 1: 572 573.

పార్టు 2: 572 మాత్రం.

ఆర్థోపీడిక్స్ :

పార్టు 1: లేరు.

పార్టు 2: లేరు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాదు జూన్ 11: సెలవు పైఉన్న ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు డా॥ జి. సి. ఎస్ నాయుడిని పిలిపించి, మే 22 నుంచి ప్రజారోగ్య శాఖ (ఆరోగ్య విభులప్రచారం సిబ్బంది శిక్షణ విభాగానికి) అసిస్టెంటు డైరెక్టరుగా. డా॥ గులాం అహమ్మద్ స్థానే నియమించారు.

డా॥ జి. సి. ఎస్. నాయుడికి మంజూరైన వాడుకొన్న సెలవుపోగా మిగిలిన సెలవును రద్దుచేశారు.

డా॥ గులాం అహమ్మద్ను, హైదరాబాదు ప్రాంతానికి, ప్రజారోగ్యశాఖ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరుగా, డా॥ వి. డి. పరమశివం స్థానే నియమించారు.

డా॥ వి. డి. పరమశివంను గుంటూరు ప్రాంతానికి, ప్రజారోగ్య శాఖ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరుగా, డా॥ ఏం. వల్లభరావు స్థానే నియమించారు.

బొబ్బిలి రామాటాకీస్ పనివారి తగాదా

హైదరాబాదు, జూన్ 11: విశాఖ జిల్లా బొబ్బిలిలో రామాటాకీస్, గేటు కాపలా మనిషిని తాత్కాలికంగా ఉద్యోగంనుండి తీసివేయడం వల్ల, ఒక జవానును బర్తరఫ్ చేయడం వల్ల పనివారికి యజమానులకు తగాదా యేర్పడింది. ఈతగాదాను మధ్యవర్తి విచారణకు గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి ప్రభుత్వం నిర్దేశించింది.

పాక్ నాయకులతో ఇల్లిఫ్ చర్చలు

క్రొత్త సూచనలు ఏవీలేవని ప్రకటన

లాహోర్, జూన్ 11: కాలవ నీటి తగాదా విషయమై పాకిస్తాన్ నాయకులతో ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ ఇల్లిఫ్ చర్చలు ప్రారంభించారు. భారత నాయకులతో సంప్రదించి, శ్రీ ఇల్లిఫ్ ఇక్కడకు వచ్చారు. పాకిస్తాన్ నాయకులతో చర్చించేందుకు తాత్కాలిక క్రొత్త ప్రతిపాదనలు తీసికొనిరాలేదని ఢిల్లీనుండి రాగానే ఆయన ప్రకటించారు.

కాబూల్ నుండి వచ్చి, ప్రధాని సురావర్దీ, పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు శ్రీ గుర్మానీతో కలిసి శ్రీ ఇల్లిఫ్‌తో ఒక గంటసేపు మాట్లాడారు. ఈ చర్చలలో కొన్ని విషయాలపై వివరణ జరిగిందనీ, ఇంతకుమించి ఏమి చెప్పినా విపరీత పరిస్థితి కలుగవచ్చునని శ్రీ సురావర్దీ చెప్పారు. ప్రధాని ఈ రాత్రికి బయలుదేరి డక్కాకు వెళ్ళిపోయారు. ఆర్థికమంత్రి శ్రీ అంజాద్ ఆలీ నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం శ్రీ ఇల్లిఫ్‌ను లేపు కలిసికొంటుంది.

న్యూఢిల్లీలో వాలుగు రోజులపాటు భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, శ్రీ ఇల్లిఫ్ ఈ రోజు ఉదయం ఇక్కడకు వచ్చారు.

ఢిల్లీలో సంప్రదింపులు సఫలమయ్యాయా అన్న ప్రశ్నకు ఈ చర్చలలో ఇదివరకటికన్నా ఎక్కువకుపోలేదు అన్నారు. కాలువనీటి తగాదా విషయమై పరిమిత మధ్యవర్తిత్వానికి భారత పాకిస్తాన్ దేశాలు అంగీకరించాలనే సూచన ప్రపంచబ్యాంకు ప్రతిపాదనలలో ఉంది. అంతకుమించి క్రొత్తప్రతిపాదని ఏమీలేదు అన్నారాయన.

నీటిసరఫరా కట్టాలని భారతదేశం చెప్పలేదు

పాకిస్తాన్‌కు పంపేనీటిని కట్టివేయాలని భారతదేశం ఎప్పుడూ సూచించలేదని మరోప్రశ్నకు శ్రీ ఇల్లిఫ్ సమాధానం చెప్పారు. ఉభయదేశాల మధ్య జరిగిన ఒప్పందం గతమార్చి నెలాఖరుతో పూర్తిఅయింది. కాని అంతవరకూ వున్న పరిస్థితినే సెప్టెంబరువరకూ కొనసాగించడానికి ఉభయులూ అంగీకరించారు అన్నారు. బదులు నీటి సరఫరాను నిలిపివేసేదిలేదని భారతప్రభుత్వం మీతో చెప్పిందా అని ఒక విలేకరి ప్రశ్నించారు. ఈవిషయం ఎప్పుడూ చర్చకే రాలేదనీ, నీటి సరఫరాను భారతదేశం కట్టివేస్తుందని తాను భావించడంలేదనీ ఆయన జవాబు చెప్పారు.

లాహోర్‌లో శ్రీ ఇల్లిఫ్ రెండు, మూడురోజులు ఉంటారని పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ అంజాద్ ఆలీఅన్నారు. అనంతరం శ్రీ ఇల్లిఫ్ ఢిల్లీకితిరిగివస్తారు.

వ్యవసాయంలో పరిశోధన

రైతుసమస్యలుచేరేట్లు జరపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11: కేంద్ర ప్రభుత్వ, ఆహార వ్యవసాయశాఖలకు, సమాజ వికాస కార్యక్రమాలశాఖకు సంబంధించిన సమన్వయ సంఘం యివాళ సమావేశమై, వ్యవసాయరంగంలో పరిశోధన, రైతులసమస్యలను తీర్చగలిగేవిధంగా సాగించడం అవసరమని నిర్ణయించింది.

కేంద్ర వ్యవసాయాభివృద్ధి సంస్థలు, సమాజ వికాసకేంద్రాలు వ్యవసాయ పరిశోధన ఫలితాలను రైతులకు తెలియజెప్పాలని, రైతులు తమసమస్యలేవో వీటికి తెలియజేయాలని, యీవిధంగా వ్యవసాయసమాచారం ఉభయత్రా నడవాలని, యీసంఘం అభిప్రాయపడింది.

ఈసమావేశానికి కేంద్రప్రభుత్వ ఆహారవ్యవసాయశాఖల కార్యదర్శి శ్రీ పి. ఎన్. థాపర్ అధ్యక్షత వహించారు. సమాజవికాస కార్యక్రమాలశాఖ కార్యదర్శి శ్రీ టాండన్, యీ రెండుశాఖల సీనియర్ ఉద్యోగులు సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధి సలహాసంఘం, వ్యవసాయ పరిశోధనాఫలితాలను సమీక్షించి వాటికి, సమాజవికాస కేంద్రాల అధికారుల ద్వారా రైతులకు అందజేస్తుంది. ఇకనుంచి, సమాజవికాస కేంద్రాల అధికారులు, వివిధ వ్యవసాయ పద్ధతులను గురించి రైతులు ఏమనుకొంటున్నదీ, వాటినిఎలా అనుసరిస్తున్నదీ తెలుసుకొని, వ్యవసాయ పరిశోధకులకు తెలియపర్చాలని యీ సమావేశంలో నిశ్చయించారు.

వ్యవసాయ సంబంధమైన చర్చా పరిషత్తులకు, రైతులను కూడా ఆహ్వానించాలని యీ సంఘం వారు శిఫార్సు చేశారు.

జిల్లాలో, క్రొత్త వవ్యసాయ పద్ధతులను ప్రయోగాత్మకంగా భారీ ఎత్తున అమలు జరిపి, వివిధ పద్ధతులను తమ భూముల సేద్యంలో అనుసరించే ముందుగా వాటి ఉపయోగాలను రైతులు తెలుసుకొనే అవకాశం కల్పించాలని కూడా వీరు నిశ్చయించారు.

తిరిగి రాయబార సంబంధాల ఏర్పాటు

పాక్, అఫ్ఘాన్ ప్రధానుల సంయుక్త ప్రకటన

కరాచీ, జూన్ 11: పాకిస్తాన్, అఫ్ఘాన్‌స్థాన్ ప్రధానమంత్రులు ఉభయ దేశాల మధ్య తిరిగి రాయబార సంబంధాలను నెలకొల్పుకొనడానికి అంగీకరించారు. ఈ విషయాన్ని ఈ దేశాల ప్రధానులు చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సమతిలో రెండు దేశాలు సహకారంతో వ్యవహరిస్తాయని కూడా ఈ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనను కాబూల్, కరాచీలనుండి ఒకేమారు విడుదలచేశారు.

గత మూడురోజులుగా అఫ్ఘాన్ ప్రధాని సర్దార్. మహమ్మద్ దావూద్ ఖాన్‌తో పాకిస్తాన్ ప్రధాని సురావర్దీ జరిపిన సంప్రదింపుల అనంతరం ఈ ప్రకటన వెలువడింది. ఇంకా విదేశాల అధ్వర్యంలో ఉండే దేశాలు స్వాతంత్ర్యం పొందడానికి ఉభయదేశాలూ కృషిచేస్తాయని కూడా అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌రాష్ట్రం ఏర్పాటు విషయమై తగాదా వచ్చిన 1955లో కరాచీలోని తమ రాయబారిని అఫ్ఘాన్ ప్రభుత్వం స్వదేశానికి పిలిపించింది. ఈ నిర్ణయానికి నిరసనగా కాబూల్‌లోని తమ రాయబారిని పాకిస్తాన్ ప్రభుత్వం ఉపసంహరించింది. పశ్చిమపాకిస్తాన్‌ను ఏ రాష్ట్రంగా రూపొందించడం, పాకిస్తాన్‌లో ఉన్న పుష్తూన్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని త్రోసిపుచ్చడమేనని అప్పుడు అఫ్ఘాన్‌స్థాన్ తెలియజేసింది.

అంతర్జాతీయ వ్యవహారాలలో ఈ దేశాలు అనుసరించే విధానాలను పరస్పరం అభినందించుకొన్నారు (అఫ్ఘాన్‌స్థాన్ తటస్థ విధానాన్ని అవలంబిస్తూండగా, పశ్చిమరాజ్యాల సైనికకూటములలో పాకిస్తాన్ చేరింది.)

పుష్తూనిస్తాన్ విషయమై కరాచీలో జరిగిన ఒప్పందాన్ని ఉభయ ప్రధానులూ అంగీకరించినట్లు ఈ ప్రకటనలో తెలిపారు. సుహృద్భావ చర్చలద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కరాచీలో ఉభయదేశాల నాయకుల మధ్య జరిగిన సంప్రదింపులలో నిర్ణయించారు. ఉభయదేశాలమధ్య ఆర్థిక సాంస్కృతిక సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవాలన్నారు. పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ మీర్జా ఆహ్వానాన్ని అంగీకరించి, అఫ్ఘాన్‌రాజు జహీర్ హుస్సేన్ వచ్చే డిశంబరులో పాకిస్తానులో పర్యటించేందుకు అంగీకరించారని కూడా వీరు పేర్కొన్నారు.

తన సంప్రదింపులు సఫలమయ్యాయని లాహోర్ చేరగానే పాకిస్తాన్ ప్రధాని సురావర్దీ అన్నారు. ఇకముందు ఉభయదేశాలూ, మరింత సన్నిహితం కావలవన్నారు.

పాశ్చాత్యుల కనుగుణంగా అఫ్ఘాన్ ఉండడంమంచిదట

కరాచి, జూన్ 11: తమకు అఫ్ఘాన్‌స్థాన్ అనుగుణంగా ఉంటే పాశ్చాత్య రాజ్యాలు ఎంతో హర్షిస్తాయనీ, ఇది సాధ్యంకాకపోతే కనీసం "పూర్తి తటస్థ" విధానాన్ని అయినా అవలంబించాలని వారి అభిమతమనీ కాబూల్లో బ్రిటిష్ రాయబారిగా నియమితులైన యం. సి. గిల్లెట్ అన్నారు. పాకిస్తాన్ అఫ్ఘానిస్తాన్ దేశాల మధ్య అంతర్జాతీయ పరిహద్దుగా డ్యురాండ్ గీతను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించిందని కూడా ఆయన తెలిపారు. పత్రికా విలేకరులతో నిన్న ఇక్కడ మాట్లాడుతూ శ్రీ గిల్లెట్ ఈ విషయాలు తెలిపారని పాకిస్తాన్ అపోసియేటెడ్ ప్రెస్ ప్రకటించింది. శ్రీగిల్లెట్ కాబూల్‌లో రాయబార పదవిని తీసికొనేందుకు వెడుతూ ఇక్కడ దిగారు.

రేడియోల ఫ్యాక్టరీపై బందిపోట్ల దాడి

పూనా, జూన్ 11: ఈ నగరంలో నిన్న రాత్రి 15 మంది బందిపోటుదొంగలు రేడియో పరికరాలు తయారుచేసే ఫ్యాక్టరీపై దాడిచేసి, లక్ష రూపాయల విలువగల మూడు యంత్రాలను ఎత్తుకొని పోయారు.

ఈ ఫ్యాక్టరీ నగర శివార్లలో ఉంది. అర్ధరాత్రి దాటిన తర్వాత, బందిపోటుదొంగలు ఫ్యాక్టరీలో ప్రవేశించి, ముగ్గురు కాపలా మనుషుల నోళ్లూ గుడ్డలు కుక్కి తన్ని కట్టి పడేశారట.

అతి స్వల్పమైన వ్యవధిలో మొత్తం 500 పౌన్లు బరువుగల మూడు యంత్రాలను ఎలా విప్పి పట్టుకొని పోగలిగారు, ఆ యంత్రాలతో ఏం చేస్తారు అని యిక్కడ ఆశ్చర్యపడుతున్నారు. ఫ్యాక్టరీలోని డబ్బుగాని, యితరమైనవే ఆస్తిగాని దొంగిలించలేదట.

అకాబాలో ఇజ్రేల్ నౌక

లండన్, జూన్ 10: 898 టన్నుల ఇజ్రేలీ నౌక ఒకటి అకాబా సింధుశాఖ ఉత్తరకొసనున్న ఇజ్రేలీ రేవు 'ఎలాత్'ను చేరుకొన్నట్లు యిక్కడికి వర్తమానం అంది ఈ నౌక ఇజ్రేలీ కెండాతోనే బయలుదేరి అకాబాలో ప్రవేశించిందట.

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

న్యూఢిల్లీ, జూన్ 11: శ్రీ ఎస్. హెచ్. జహీరీను, జూన్ 15 నుంచి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యుడుగా, రాష్ట్రపతి నియమించారని కేంద్రప్రభుత్వశాఖ ప్రకటించింది.

పరిశ్రమలను క్రమబద్ధం చెయ్యడానికి పథకం

యజమానులు, కార్మికులు కలిసి మార్పులు చేసుకునే అవకాశం

న్యూఢిల్లీ, జూన్ 11: పరిశ్రమలను క్రమబద్ధం చెయ్యడానికిగాను భారతప్రభుత్వం ఒక ఆదర్శపథకాన్ని తయారుచేసినట్లు తెలుస్తున్నది.

ఈపథకం ప్రకారం, ఈవర్గాన్ని యజమానులు, కార్మికులు, ఆలోచించుకుని, పరిశ్రమలను క్రమబద్ధం చేయడానికైన కార్యక్రమాలు అమలు పరచుకోవలసి వుంటుంది.

రాజధానివార్తలు

హైదరాబాదు, జూన్ 11: ఫేల్కానాలోని వైశ్యభవనంలో అమరావతి వాస్తవ్యులు శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి సంపూర్ణ రామాయణ కాలక్షేపం మే 21 నుంచి రోజూ జరుపుతున్నారు. ఈనెల 18 వరకు ఇది సాగుతుంది.

రాకపోకల నిబంధనలు

రక్షకభటశాఖ నగరంలో అమలు జరపడానికి సర్వసాధారణంగా విధించే ఆంక్షలన్నీ ప్రజల ఉపయోగానికేనని ప్రజల సహకారం లభ్యం కాకపోతే రక్షకభట శాఖ తీసుకునే చర్యలన్నీ వ్యర్థం కావలసినే నగర పౌరులకు నచ్చజెప్పడానికి నగరరక్షక భటశాఖాధికారి శ్రీ విజయరంగం ఒక క్రొత్తమార్గం అవలంబించబోతున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో చిన్న చిన్న సమావేశాలు ఏర్పాటు చేస్తారు. కొంచెం పెద్దదిగా వున్న ఏదు కౌంటర్లలోనో ఏ గృహారణములోనో ఏర్పాటు చేసే యీ సమావేశానికి ఆ వాడలోని ప్రముఖులందరినూ ఆహ్వానిస్తారు. రాకపోకల నిబంధనల విషయంలోను పౌర నిర్మూలన విషయంలోను రక్షక భటాధికారులు తీసుకునే చర్యలను గురించి వారికి శ్రీ విజయరంగం స్వయంగా వివరిస్తారు. వారి సలహాలను సహకారాన్ని కోరుతారు. ఈపద్ధతి వల్ల నగరంలోని బాటలవెంట ప్రమాదాలను తగ్గించవచ్చని ప్రజలకు అధికారులకు మధ్యగల సన్నిహిత సంబంధం పౌర నిర్మూలనకు దోహదం చేస్తుందని రక్షక భటాధికారులు అభిప్రాయపడుతున్నారు.

5 నెలల జీతాలు ఇంతవరకు రాలేదు

కాసన పట్నుడు శ్రీ యం. శ్రీనివాసరావు విద్యాశాఖ డైరెక్టరును కలుసుకుని నిజామాబాదు జిల్లాలోని సమాజ వికాస కేంద్రాలలో నియమితులైన 92 మంది ఉపాధ్యాయులు 19 మంది నాలుగు నెలల నుంచి జీతాలే గుట్టలేదని వారిసంగతి శ్రద్ధ వహించాలని విజ్ఞప్తిచేశారు.

వెనుకబడిన జాతుల సంఘం

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘం శ్రీ బి. వి. రమణయ్య అధ్యక్షతన సమావేశమై సంఘ నిబంధనల రూపొందించేందుకు ఒక ఉపసంఘం నియమించారు. సభ్యులు : శ్రీయుతులు ఎ. భగవంత్ రావు, వి. వి. రమణయ్య, కె. వి. కేశవులు, యస్. ఆర్. వెంకటేశం, గొతులచ్చన్న, అన్నం విశ్వనాథరావు, యస్. వీరాచారి, కె. ఎస్. నారాయణ, ఓ. శ్రీరాములు.

జూలై 6 న నిబంధనల ముసాయిదాను సమర్పించాలి.

కార్మికులసమ్మె వాయిదా

ప్రభుత్వ బట్టీల కార్మికులు తమ సమ్మె నిర్ణయాన్ని ఎక్సయిజు మంత్రి ఇచ్చిన హామీల దృష్ట్యా వాయిదా వేశారు. జీతాలలో 25 శాతం పెరగాలని వీరు ప్రధానంగా కోరుతున్నారు. ఇటీవల ఎక్సయిజు మంత్రిని కలుసుకుని విన్నవించిన మీదట తమ నిర్ణయం మార్చుకున్నారు.

ఏప్రిల్‌లో 16 వేలమందికి ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జూన్ 10: ఈ సంవత్సరం ఏప్రిల్‌లో ఉద్యోగ సాధక కేంద్రాల ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలు దొరికినట్లు, మొత్తంమీద దేశంలో, ఆ నెలలో ఉద్యోగాల పరిస్థితి కొంచెం మెరుగైనట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఉద్యోగసాధక కేంద్రాల ద్వారా తమకు కావలసిన అభ్యర్థులను, యజమానులు తీసుకోవడం మునుపటికన్న కొంచెం ఎక్కువైంది.

దేశంలో 5,827 మంది యజమానులు ఆ నెలలో తమ సంస్థలలో మొత్తం 27,469 ఖాళీలు వచ్చినట్లు ప్రకటించారు. ఆ క్రితంనెలలో వారు తెలియజేసిన ఖాళీలు 22,646.

15,814 మందికి ఉద్యోగ సాధక కేంద్రాలు ఉద్యోగం చూపించాయి. ఆ క్రితంనెలకన్నా 2,748 ఎక్కువ. ఈ 15,814 ఉద్యోగాలలో 5,827 కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు. 2,468 వ్యక్తులు నిర్వహించే సంస్థల ఉద్యోగాలు. ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకొన్నవారు ఇంకా 7,58,587 ఉన్నారు.

జూలై 11, 12 లలో ఆలోచన

ఈ కార్యక్రమాన్ని గూర్చి, ఈ పథకాలనుగూర్చి జూలై 11, 12 లలో జరిగే, భారత కార్మిక సమావేశంలో ఆలోచిస్తారు, ఇందులో ప్రభుత్వ ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధుల సభ్యులు. వీరు కనుక ఈపథకాన్ని ఆమోదిస్తే, అప్పుడు వివిధపరిశ్రమల ఈక్రమబద్ధ కార్యక్రమం సులువుగా అమలు జరుగుతుందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

సాంకేతికమైన మార్పులు

ఇప్పుడు ప్రభుత్వం తయారుచేసిన పథకం ప్రకారం, పరిశ్రమలలో సాంకే

...ుర్వేద కాలేజి.
...రు.2.
...లో చదువ దలచిన
...-1957) జూలై 1 వ
...స్తులు కాలేజి ప్రిన్సి
...పుకోవలెను. ఈసంవత్స
...వైద్యశాఖ కూడ యా
...ము నడుపబడును. వివర
...రు ప్రిన్సిపాల్ గారికి 75
...పంపుతూ, తమ చిరు
...క వరు పంపుకోవలెను. ఇందు
...న విద్యార్థి S. S. L. C.
...సైన కలిగియుండవలెను.
) దివి రంగాచార్యులు,
ప్రిన్సిపాల్.
గుంటూరు, 9-6-57.

...మల తిరుపతి దేవస్థానం
...గారు, వెండి, వగైరా
ఏలం నోటీసు

...మల తిరుపతి దేవస్థానములో
...డిలో రాబడిన బంగారు సుమారు
...తులములు, వెండి సుమారు 50,000
...ములు, మరియు యితర వస్తువులు
...957 వ సం॥ జూన్ నెల 17-వ తేది
...సోమవారం పగలు 2 గం॥ మొదలు తిరు
...పతి దేవస్థానం హుజూరు ఆఫీసు తిరు
...పతిలో (Tirumala Tirupati Devasthanams Huzur office, Tirupati)
...ఆ దినమున్ను, తరువాత ఏలం పూర్తి
...అగునంతవరకు ప్రతిదినమున్ను పగలు
12 గంటలకు ప్రారంభించి యేలం వేయ
బడును. ఏలంలో పనులుచేయ కోరు
...ముందుగా రూ. 200 యలు ధరావత్తు
...కట్టి ఏలంలో పనులు చేయవలసినది.
ఏలం అయిన రెండు రోజుల లోపల
...కోరినవారు సదరు పనులు మొత్తమును
చెల్లించి లాట్లను పుచ్చుకొనవలయును.
అట్లు వాయిదా లోపల తీసుకొనని
యెడల సదరు లాట్లను మరు యేలం
వేయించి అందుచే దేవస్థానమునకుకలిగే
నష్టమును క్రమప్రకారం అసల్ పనులు
దారుని వద్దనుంచి వసూలు చేయబడును.
మిగత విషయములు తెలియ కోరువారు
తిరుమల తిరుపతి దేవస్థానం ఆఫీసులో
విశదముగ తెలుసుకొనవచ్చును.
(Sd) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
తిరుపతి, 24-5-57.

...రు, వగిరాలు,
...మణులువగైరా
...లు కలిసినది.
...పర్వవ్యాధులు, మొండి
...లు, ఆరోగ్యము ను
...ృ ఔషధము ఇది ఒక్కటే.
...లిటరేచరుకు వ్రాయండి.
...KATNA KALPA PHARMACY
Julundur City (India)
Grams: "Navratna"

కావలెను

కైకలూరులో (కృష్ణాజిల్లా) ఆంధ్ర పత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.



కావలెను

మోటారు ఇన్సురెన్సు ప్రతినిధులుగా పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశమునందంతటా ఫీల్డు ఆఫీసర్లు, ఏజెంట్లు కావలెను.

* సరసమైన ప్రీమియము రేట్లు *

వివరములకు:

శ్రీ సి. జే. కోల్,

మోటారు ఓనర్సు మ్యూచుయల్ ఇన్సురెన్సు కం॥ లి॥

108, పరోజసీ దేవిరోడ్, (మేడమీద), సికిందరాబాదు.
మద్రాసు బ్రాంచి: 875, ఎస్ప్లనేడ్, మద్రాసు. 1.

మద్రాసు - న్యూఢిల్లీ

మధ్య

ఏర్ కండిషన్డ్ డీలక్స్ వెస్టిబ్యూల్డ్ ట్రెయిన్ సర్వీస్

సుఖముగా, వేగముగా ప్రయాణముచేయుటకు సరి క్రొత్త యేర్పాటు.

* ఈ సర్వీసులో గమనింపదగ్గ కొన్ని విశేషములు:. *

1360 మైళ్లప్రయాణపు దూరమునంతియు 40 గంటల్లో పూర్తిచేయును ప్రాచ్య, పాశ్చాత్య పద్ధతులలో భోజన సదుపాయముగల వెస్టిబ్యూల్డ్ యేర్ కండిషన్డ్ డైనింగ్ కారుకూడా యిందులో గలదు.

హెచ్చు తరగతి యేర్ కండిషన్డ్ కోచిలో 20 బెర్తులుగలవు. ఈ తరగతికి ఛార్జీలు, యితర రైళ్లలలో యిదే వసతికి యెంతఛార్జీయో అంతేఛార్జి.

మూడవ తరగతి ప్రయాణీకులకు 240 యేర్ కండిషన్డు సీట్లుగలవు, ఇవన్నియు మెత్తలుగలిగి, వాలుగా సుఖముగా కూర్చొనదగినట్లు యేర్పరుపబడియున్నవి. ఈ సీట్లకు మామూలు రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ మూడవతరగతి ఛార్జీకి తోడు, మైలు ఒకటికి పాలుగుపైసలు అదనముగా ఛార్జి చెల్లించవలెను.

మద్రాసు, న్యూఢిల్లీలనుండి ప్రారంభిము చేయు ప్రమాణములకు పదిరోజులు ముందుగా రిజర్వేషనుకు చెల్లించవలసిన మామూలు రుసుము చెల్లించి, పై రెండు తరగతులకు రిజర్వేషను చేసికొనవచ్చును. 400 మైళ్లకు మించి హెచ్చు తరగతిలో ప్రయాణము చేయునపుడు ఒక నెలకు ముందుగాకూడ రిజర్వేషను చేసికొనవచ్చును.

బరువైన లగేజి ముందుగానే బుక్కు చేసికొనబడి, బ్రేక్ వాక్ కంపార్టుమెంట్లలో మాత్రమే తీసికొని పోబడును.

మద్రాసులో సోమ, శుక్రవారములలోను, న్యూఢిల్లీలో బుధ, శనివారములలోను బయలుదేరును.

ఈ రైలులో ప్రయాణముచేసిన విశ్రాంతి తీసికొన్నట్లుండును. ఎండకాలములో చల్లదనం, శీతకాలంలో వెచ్చదనం కలిగిస్తు, మీ ప్రయాణ కాలములో రుమ్ము, శబ్దము వుండదు.



దక్షిణ రైల్వే.

రాష్ట్రమంతటికీ ఏకైక ప్రాతినిధ్య సంస్థకాదు

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు: ప్రభుత్వ వైఖరిపై విద్యామంత్రి వివరణ

హైదరాబాదు, జూన్ 11: కొత్తగా అవతరించిన అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తును, రాష్ట్రమంతటికీ ప్రాతినిధ్యం వహించగల ఏకైక సంస్థగా పరిగణించడం సాధ్యంకాదు అని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావుగారు చెప్పారు.

"ఇతర సాహితీ సంస్థలను చూచినట్లే, అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తును గూడా ప్రభుత్వం చూస్తుంది. అయితే ప్రభుత్వము ఏర్పాటు చేయు దలచుకొన్న సాహిత్య అకాడమీకి, దీనికి సంబంధం ఉండదు" అని శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

ప్రభుత్వము ఒక సంస్థను వ్యవస్థీకరించేటప్పుడు ఎన్నో విషయాలు దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుందని, యే ఒక సంస్థను రాష్ట్రమంతటికీ ప్రాతినిధ్యము వహించే ఏకైక సంస్థగా గుర్తించడము సాధ్యముకాదు అని మంత్రి అన్నారు.

అఖిలాంధ్రానికి చెందిన సాహిత్య సంస్థ ఒకటి ఉండాలని ఎంతోకాలం నుంచీ, ఆంధ్ర రచయితలు కాంక్షించినట్లు ఫలితంగా, ఇప్పుడు ఒక సంస్థ యేర్పడింది కదా అని మంత్రి అన్నారు. ఆయన ఇలా అన్నారు.

"ఆంధ్రదేశములో నవ్య సాహిత్య పరిషత్తు, కాకినాడ కవిపండిత పరిషత్తు లాంటి సంస్థలు ఉన్నవి. ఆంధ్ర వాఙ్మయానికి అవసర సామాన్యమైన సేవ చేస్తున్నాయి. అలాంటప్పుడు ఏదో ఒక సంస్థకు ప్రాతినిధ్యస్థానము ఇవ్వడము తగదు. అన్ని సంస్థలపట్ల సమానమైన వైఖరిని అవలంభించడమే న్యాయము."

కేరళంలో కొత్త పన్నులు

ప్రతిపక్షాల విమర్శ

త్రివేంద్రం, జూన్ 11: కేరళ ప్రభుత్వం రైతులుమీద వేసిన కమ్యూనిస్టులు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు విరుద్ధంగా వున్నాయంటూ ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కోషఫ్ చాఫికత్తు శాసనసభలో విమర్శించారు.

కేరళ బడ్జెట్టునుగూర్చి నిన్న ఈ శాసనసభలో చర్చ ప్రారంభమైంది. చాలామంది సభ్యులు కేరళను "దక్షిణ ప్రాంతీయ ఆహార మండలం" చేర్చకపోవడాన్ని భేదాన్ని వ్యక్తంచేశారు. ఆమండలంలో కేరళ రాష్ట్రాన్ని చేర్చట్లుగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిన్నగూడా ప్రజాసోషలిస్టులు, కాంగ్రెసువారు, బడ్జెట్టు ప్రతిపాదనలను విమర్శించారు. ఇవ్వాళ్లే ఈ ప్రజాసోషలిస్టులు ప్రభుత్వాన్ని ఇన్ని పన్నులు విధించడానికి బదులు, మద్య నిషేధాన్ని తొలగిస్తే, కొవలసినంత డబ్బు వస్తుందని సూచించారు.

కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రోసమ్మపున్నూస్ ఈ ప్రతిపాదనలను సమర్థించారు. చిన్న రైతులుపిటినిగూర్చి చాలా సంతోషిస్తారు అన్నారు. ఈ పన్నులను ప్రతిఘటిస్తున్నవారంతా ధనవంతులు, భూస్వాములు అనిగూడా ఆవిడ తెలియజేశారు.

శ్రీమతి లీలాదామోదర మీనన్ (కాంగ్రెస్) మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, అయిన దానికి, కానిదానికి కేంద్రాన్ని అని లాభంలేదని, నిరుద్యోగ నిర్మూలనకుగాను ప్రభుత్వం చేస్తున్నది ఏమిటో తెలియకుండా వున్నదని, మద్యనిషేధాన్ని తొలగించరాదని విశదం చేశారు.

కేరళ ప్రభుత్వం వేస్తున్న పన్నులవల్ల మామూలు వాళ్లకు భారం అధికం అవుతుందని ముస్లింలీగు సభ్యుడు శ్రీ హాస్సన్‌గని అన్నారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. సి. అబ్రహాం, బడ్జెట్టులో కొత్తకాని, అభ్యుదయం గాని ఏమీ లేదని, సర్వమైన ప్రాథమిక పాఠశాలల బాధ్యతను ప్రభుత్వం వహించడం ఘోరంగావున్నదని వాదించారు.

శ్రీ జి. పి. తంపి (కమ్యూనిస్టు) మాట్లాడుతూ తమపార్టీ అమ్మకాల పన్ను వద్దంది అనడం తప్పని, ఇప్పుడు అది చాలాముఖ్యమైన పన్ను అని అన్నారు. భూమిశిస్తులో మార్పు, నాణాలమార్పు వల్ల వచ్చిందే గాని మరేమీ లేదని చెప్పారు.

మాస్కో యువజన ఉత్సవ సంఘం

తన కేసంబంధం లేదని డా॥ కేస్కార్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 10: మాస్కో యువజనోత్సవాలకు సంబంధించి యీ దేశంలో యేర్పడ్డ సంఘాన్ని ఆదరించే వారిలో తాను ఒకణ్ణి అన్నట్లు పత్రికలలో వెలువడిన వార్తలు నిజంకావని, కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖ మంత్రి డా॥ బి. వి. కేస్కర్ యివాళ ప్రకటించారు. ఈ సంఘంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 12:

బంగారు వండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సీల్బుటాప్సుతో పశా రు. 72.00
పేట్లాబంగారం తులం రు. 107.12
మూసా బంగారం తులం రు. 105.75
సీమవెండి తులం 100 కి రెడి 185.00
చిల్లర ధర రు. 1.88

వేరుశనగ

(551 పా॥ 1-కి ఎక్సుకోప్రా గిడ్డంగులు మెషిన్ సీల్బుటాప్సుతో పశా డిసెంబరు రు. 159-165
వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ బిలో % పా.) రెడి చిల్లర ధర 885.00
50 టిన్‌కాయనూనె (87½ పౌనులు సీల్బుటాప్సు అదనం, అంబుమార్కు రు. 80.00
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా 81.00
రాజా రు. 80.50

ఆముదం

తిరుపత్తూరు (500 పా.) రు. 860

పంచదార

సేలం లోటస్ ఫ్యాన్ (87½ పా) 28.00
ఫ్యాసిస్ (2 అందరు) 103.22-103.76

న్యూయార్క్ దూది

అక్టోబరు వాయిదా ధరలు

న్యూయార్క్, జూన్ 11: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర 34.58
నేటి ముగింపు ధర 34.50

భీమవరం ధరలు

భీమవరం, జూన్ 10: క్రిందటి వారాంతంలో ఇక్కడి మార్కెటులో ధరలు తగ్గుముఖం పట్టినవి. మిల్లు యజమానులబద్ధ, ఎగుమతి వ్యాపారస్తులబద్ధ పరకు చాల అధికంగా నిలువ ఉన్నది. (ఈ వివరాలు 'ఆంధ్రపత్రిక'లో ప్రచురితమైనవి.)

మార్కెటులో ప్రస్తుతం ధరలు ఇలా ఉన్నవి (బ్రాకెట్లలో మేసెల ఆఖరివారంలో ఉన్న ధరలు ఇవ్వడమైనవి):

ధాన్యం:

గరికలు	రు. 22-50	(24-50)
అక్కుళ్లు	25-00	(27-00)
కృష్ణకొటుకలు	27-50	(28-50)
సన్నకృష్ణకొటుకలు	28-00	(29-00)
బంగారు తీగలు	29-00	(31-00)

బియ్యం:

గరికలు-ఉప్పుడుబియ్యం	37-00	(41-00)
అక్కుళ్లు	40-00	(42-50)
కృష్ణకొటుకలు	43-00	(46-00)
సన్నకృష్ణకొటుకలు	44-00	(47-50)
బంగారుతీగలు	47-00	(50-00)

(స్వ. వి.)

క్రీడారంగం:

ఢిల్లీలో ప్రథమ ఆసియా రైల్వే క్రీడోత్సవం

25 దేశాలకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జూన్ 11: ఈ ఏడాది డిసెంబరు నెలలో ఢిల్లీలో జరుగనున్న ప్రథమ ఆసియా రైల్వేక్రీడోత్సవంలో పాల్గొనడానికి 25 దేశాలను ఆహ్వానించడమైనది.

భారతరైల్వేస్పోర్ట్సు కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎమ్. కె. కాల్ ఈ సందర్భంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆసియాదేశాల ప్రతినిధులను కలుసుకొని, క్రీడోత్సవ నిర్వహణంలో తోడ్పడమని అభ్యర్థించారు. రైల్వే పనివారి క్రీడోత్సవం ఈ పద్ధతిని ఆసియాలో నిర్వహించడం ఇదే మొదటిపర్యాయం. శ్రీ కాల్ క్రీడోత్సవ నిర్వాహక సంఘానికికూడా అధ్యక్షులుగా ఉన్నారు.

క్రీడోత్సవంలో పాల్గొనడానికి ఈ క్రింద సూచించిన దేశాలను ఆహ్వానించడం జరిగినది: బోర్నియో, బర్మా, కాంబోడియా, సింహళం, చైనా, హాంకాంగ్, ఇండోనీసియా, ఇరాన్, ఇరాక్, లెబనాన్, మలయా, నేపాల్, పాకిస్తాన్, ఫిలిప్పీన్సు, సౌదీ, అరేబియా, సింగపూర్, సిరియా, తాయిలాండు, టర్కీ, వియత్‌నామ్, డెమాక్రాటిక్ రిపబ్లిక్, వియత్‌నామ్ రిపబ్లిక్ (దక్షిణ వియత్‌నామ్), ఆఫ్ఘనిస్తాన్, జపాన్, జోర్డాన్, లావోస్.

క్రీడోత్సవంలో వ్యాయామక్రీడల పోటీలు, ఫుట్‌బాల్, హాకీ ఆటలపోటీలు ఉంటవి.

ఆహ్వానించిన అన్ని దేశాలు ఆహ్వానం అంగీకరించిన పక్షంలో దాదాపు 450 మంది ఈ ఉత్సవంలో పాల్గొనవచ్చునని క్రీడోత్సవ నిర్వాహకసంఘ కార్యదర్శి శ్రీ పి. కె. మధుర్ చెప్పారు. ఉత్సవం ఇక్కడి రైల్వే స్టేడియంలో జరుగుతుంది. "ఇది మొదటి ఆసియా రైల్వే క్రీడోత్సవం. ఇది విజయవంతంగా నిర్వహించగలిగితే, ఇదేవిధంగా ఇతర ఆసియాదేశాల రాజధాని నగరాలలోకూడా ఇకముందు ఇట్టి క్రీడోత్సవాలు ఏర్పాటు చేయాలని మాకోరిక" అనికూడా ఆయన చెప్పారు.

స్టేడియంలో కొత్తి 'సిండర్ ట్రాక్' నిర్మిస్తున్నారు. భారతీయ రైల్వే ఎథిలీట్స్‌కు శిక్షణ గరపడం అప్పుడే ప్రారంభమైనది.

బాస్కెట్‌బాల్ పోటీలు

హైదరాబాదు, జూన్ 11: అఖిల భారత ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ టూర్నమెంటులో ఈ రోజున బెంగుళూరు భారత్ యూనియన్ జట్టు 54-32 స్కోరుతో హైదరాబాదు రోడ్ ట్రాన్సుపోర్టు క్లబ్బును ఓడించారు. బెంగుళూరు జట్టు తరఫున పావనం 15 పాయింట్లు సంపాదించారు.

ఈ రోజు జరిగిన రెండవ పోటీలో సిటీ కాలేజి ఓల్డుబోయిస్ క్లబ్ జట్టు 82-30 స్కోరుతో ఢిల్లీ పోలీసుజట్టును ఓడించారు.

మూడవ పోటీలో వై. ఎమ్. సి. ఎ. (రెడ్స్) జట్టు 46-30 స్కోరుతో మద్రాసు సేమవల్స్‌ను ఓడించారు.

సింహళ టేబుల్ టెన్నిస్ పోటీలు

కొలంబో, జూన్ 11: వై. ఎమ్. సి. ఎ. రజతోత్సవ సందర్భంలో ఇక్కడ, జూన్ 15 వ తేదీని ప్రారంభమయ్యే టేబుల్ టెన్నిస్ పోటీలలో భారత ఆటగాళ్ళు ఎస్. కె. థాకర్సు, జె. సి. పోరా (జూనియర్ ఛాంపియన్) కె. నాగరాజ్, కుమారి మీనా పరంజే, కుమారి ఉషా అయ్యంగార్ పాల్గొంటారు.

బొంబాయి సంఘం వ్యాస్‌ను కొనిసంపత్‌ను కొని పంపవచ్చునని తెలుస్తున్నది.

డేవిస్‌కప్ పోటీలో బ్రిటన్ గెలుపు

పారిస్, జూన్ 10: డేవిస్‌కప్ టెన్నిస్ టూర్నమెంటు యూరోపు మండలం క్వార్టర్ ఫైనల్ పోటీలో బ్రిటన్ 8-2 స్కోరుతో ఫ్రాన్సును ఓడించినది.

బ్రసెల్స్‌లో జరిగిన రెండవ క్వార్టర్ ఫైనల్-పోటీలో బెల్జియం 8-2 స్కోరుతో మెక్సికోను ఓడించినది. సెమిఫైనల్‌లో బ్రిటన్‌కు, బెల్జియంకు పోటీ జరుగుతుంది.

స్టాక్ హోమ్‌లో జరిగిన మూడవ క్వార్టర్ ఫైనల్ పోటీలో స్వీడన్ 4-1 స్కోరుతో డెన్మార్క్‌ను ఓడించినది.

కాండీ, రోజ్‌ల గెలుపు

నూర్‌విక్ (హాలండ్) జూన్ 10: హాలండ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్సు పురుషుల డబుల్స్ ఫైనల్‌లో డి. కాండీ, ఎమ్. రోజ్ (ఆస్ట్రేలియా) 86, 8-6, 7-5 స్కోరుతో ఎల్. అయాలా (చిలీ), ఎస్. ఫ్వార్ (అమెరికాసంయుక్తరాష్ట్రాలు) లను ఓడించారు.

స్త్రీల డబుల్స్ ఫైనల్‌లో కుమారీజే. రామిరెజ్, కుమారి ఆర్. ఎమ్. రిస్ (మెక్సికో) 6-4, 6-0 స్కోరుతో శ్రీమతి డరోతీ హెడ్ (అమెరికా సంయుక్తరాష్ట్రాలు), శ్రీమతి జె. యాన్ (హాలండ్) లను ఓడించారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు

అధ్యక్షుడుగా శ్రీ ఎస్. చెన్నయ్య ఎన్నిక

బెంగుళూరు, జూన్ 10: మైసూరు ప్రదేశ్ కాంగ్రెసుకు అధ్యక్షుడు శ్రీ ఎస్. చెన్నయ్య యీరాత్రి ఎన్నికైనారు.

శ్రీ చెన్నయ్యకు 87 ఓట్లు, వీరితో పోటీచేసిన మైసూరు మాజీమంత్రి శ్రీ ఎం. వి. రామారావుకు 81 ఓట్లు వచ్చాయి.

మైసూరు శాసనసభ

సమిష్టి సమావేశంలో గవర్నరు ప్రసంగం

బెంగుళూరు, జూన్ 11: మైసూరు రాష్ట్రంలో మురికి గూడెములను సంస్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం వేసిన 75 లక్షల పథకాన్ని కేంద్రం ఆమోదించిందని, ఇందులో కొంత భాగం ఖర్చును కేంద్రం భరిస్తుందని, రాష్ట్రశాసనసభను ప్రారంభిస్తూ గవర్నరు శ్రీ జయచామరాజ వడియార్ వెల్లడిచేశారు.

అంతేగాక రాష్ట్రప్రభుత్వం 75 గ్రామాలకు మంచినీటి వసర్లు చేకూర్చడానికి కూడా పథకం వేసిందని, ఈ పథకాన్నిగూడా కేంద్రం ఆమోదించిందని ఆయన చెప్పారు.

ధార్వార్ జిల్లాలో ధర్యాప్రాజెక్టు, కూర్ జిల్లాలో లక్ష్మణతీర్థం ప్రాజెక్టు, బళ్లారిజిల్లాలో జొమ్మనహళ్లి ప్రాజెక్టులను ప్లానింగు కమిషన్ ఆమోదించినట్లు గూడా ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో ఆహారస్థితి నిగూర్చి గవర్నర్ తమ ప్రసంగంలో ఆందోళన వ్యక్తంచేశారు.

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 14

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6.50 సుప్రభాత్ 7 తెనుగు వా 7-15 వయొలిన్: కోమండూరి కృష్ణమాచారి (విజయవాడనుంచి రిలే) 7-45 కన్నడ. వా 8 ఆంగ్ల. వా 8-15 హిందీ వా 8-30 యశోదాబాయ్ 8-45 ఘజలే

మ 12-30 భక్తి సంగీతం 12-50 మరాఠీ. వా 1 స్త్రీల సంగీతం 1-45 సితార్ 1-50 తెనుగు వా.

సా॥ 5-30 కె. ఏ. రంగ్రహణ్ 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా 6-30 గ్రామసీమ 7 తెనుగు వా. 7-15 గ్రామసీమ 7-30 ఎస్. వి. పార్థసారథి (మద్రాసునుంచి రిలే) 9 ఆంగ్ల వా. 9-15 ఉ. వా 9-30 గీతావళి 9-50 యశోదాబాయ్ 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని, 7 తె. వా. 7-15 వయొలిన్: కె. కృష్ణమూచారి. 7-45 గాంధీ చర్చ, 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 గీతమంజరి, 1-30 వాద్య సంగీతం, 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 క్లారినెట్

సా॥ 5-30 వేణువు వి. శ్రీనివాసాచారి, 6 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఎస్. వి. పార్థసారథి (మద్రాసునుంచి రిలే) 9 ఆం. వా. 9-15 హార్ప్ (నాటిక), 9-30 గీతమంజరి, 10 కె. కృష్ణమూచారి, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్య సమ్మేళనం 7-15 త. వా 7-30 నాదస్వరం ఎం. వి. ఎం. మధురని సాహిబ్ (తిరుచ్చినుంచి రిలే.)

మ॥ 12-30 జి. వి. పట్టమ్మాళ్ 1 మాదర్ నిగస్చి 1-30 గీతమంజరి 1-40 హిం. వా 1-50 గీతమాలిక 2 త. వా 2-10 భక్తి గీతావళి 2-40 వయొలిన్ 2-50 క్లారినెట్.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5-30 ఆర్. రఘునాథన్ 6-05 ప్రాంతీయ వా. 6-15 వీణ: చిట్టిబాబు 6-45 టి. యస్. రాజలక్ష్మి 7-15 త. వా 7-30 ఎస్. వి. పార్థసారథి (తిరుచ్చినుంచి రిలే) 9 జంత్ర సమ్మేళనం 9-15 బాట్టు పాడల్ గల్ 9-30 సుగం సంగీత్ 9-50 వాద్య సంగీతం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)
(211-8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-50 ఎ వలె 7 తె. వా. 7-15 సుగమ్ సంగీత్ 7-30 ఎ వలె 8 ఆం. వా.

(211-8, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వలె 1 గీతమాలిక 1-30 ఆం. వా. 1-40 గానమంజరి 1-50 తె. వా. 2 గీతమంజరి 2-10 ఎ వలె.

(211-8, 49-30 మీటర్లు)

సా॥ 5 ఎ వలె 5-30 త. కార్యక్రమం (తిరుచ్చి నుంచి రిలే) 5-45 విరామసంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆం. వా. 6-05 ప్రాంతీయ వా. 6 15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9 ఆం. వా. 9-15 ఆం. ప్రసంగం (ఎం. తంగరాజ్) 9-30 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

సహగమనానికి సిద్ధమైన స్త్రీరక్షణ

బ్రహ్మజ్, జూన్ 10: తరుణంలో పోలీసులు కల్పించుకోవడంవల్ల, చితిపై సహగమనానికి సిద్ధమైన స్త్రీ ప్రాణాలు దక్కాయి.

శుక్రవారంనాడు జాస్‌పారాఅనే ఊళ్ళో, ఆ స్త్రీభర్త మరణించారు. భర్తచితిపై, తనుగూడా తగులబడిపోవడానికి ఆమెసిద్ధపడింది. ఆమె అతనిమూడోభార్యట. పెండ్లికుమార్తె వలె ముస్తాబై, స్మశానానికి శవంవెంట వెళ్ళింది. చితిపై తనను ఎక్కనీయవలసిందిగా ఆమెఅందర్నీ బ్రతిమాలిందట. వాళ్లు వల్లకాదన్నారు. ఆమె ఎంతకీ వినిపించుకోకపోయేసరికి పోలీసులను పిలవవలసిపోగా, వారు వచ్చి ఆమె ప్రయత్నం నివారించారు.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఛాయాచిత్ర ప్రదర్శనం

"మానవుని కుటుంబం"

ప్రసిద్ధ ఛాయాచిత్రకారుడు
ఎడ్వర్డు స్టయిచెన్
న్యూయార్కు నగరంలోగల ఆధునిక కళా వస్తు సంక్షేపాలయం తరఫున నిర్మించినట్టిది
సమర్పించువారు:
అమెరికా సమాచార శాఖ, మద్రాసు
మరీనా వద్ద ఎగ్జామినేషన్ హాలు ప్రక్కన
జూన్ 10 మొదలు జూలై 21 వరకు
ప్రతిరోజూ ఉదయం 9 నుండి 12, సాయంత్రం 4 నుండి 9 గంటలవరకు
ప్రవేశం ఉచితం

పనిచేయుటకు శక్తి అవసరము

మీరు అలసిపోకుండా వుంటే, చాలాసేపు పనిచేయగలుగుతారు. మీ దేహములోనూ పెదవులలోనూ శక్తి లోపించుటవల్ల మీరు అలసిపోవుదురు. ఎందుచేతనగా రక్తకణ పదార్థము మీ యొక్క రక్త ప్రవాహములో చాలతక్కువగుట వల్ల వాటిలో శక్తి లోపించును. గ్లూకోవిటాలో అమూల్యమైన రక్తకర పదార్థములు కలవు. ఇవి రక్తములో త్వరితముగా మిశ్రమై మీకు కావలసిన శక్తిని శీఘ్రముగా నిచ్చును. గ్లూకోవిటాలో వున్న విటమిన్లు, లవణ పదార్థములు మిమ్ముంచు పని బలము గానూ, చురుకుగానూ, ఆరోగ్యముగాను వుంచును.

మీరు కష్టపడి పనిచేసి అలసి నప్పుడు గ్లూకోవిటాను సేవించండి.

గూకోవిటా
శీఘ్రముగా శక్తి నిచ్చును
కార్న్ ప్రొడక్ట్సు కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి - 1 • కలకత్తా - 1

పని ముగిసిన తరువాత తాతావారి నహాన్ సబ్బుతో వారి చేతులను కడుగు కోమని నేను నా పనివారలకు చెప్పుదును.
తాతావారి
నహాన్
యాంటిసెప్టిక్ సబ్బు

"పని ముగిసిన తరువాత నహాన్‌తో కడుగు కొనుటవల్ల మురికి మరియు మలినములోని క్రిములను ధ్వంసపర్చి, అంటు పోకుటన్నిరోధించి, ఆరోగ్యమును కాపాడును. ఆ విధానము వల్లనే మా ఫేక్టరీలో పనికి రావిచారి హాజరు బహు కొద్ది. అంతేగాక, నహాన్ స్వదేశీ సబ్బు, మరి మేము ఎల్లప్పుడూ స్వదేశీ తయారుల్లనే బలపరచెదము."

100% స్వదేశీ • ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.
BISTA 3 - TOH - 23 - TA

Printed and Published for Nageswara Rao Estates (privately) Ltd. by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.